పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై వీడియో కాన్ఫరెన్స్





2లో...


# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 29, నవంబర్ 2023 16 పేజీలు

ప్రచారానికి తెర..

2 లో..

# ప్రలోభాలకు ఎర

- పోలింగుకు ఒకే రోజు సమయం
- వ్యూహాలు పన్నుతున్న ప్రధాన పార్టీల అభ్యర్థులు
- ఓటర్లను మచ్చిక చేసుకోవడానికి అనేక ప్రయత్నాలు
- అభ్యర్థులు అనేక హామీలతో పాటు మద్యం, విందులకు సన్నాహాలు
- అన్ని పార్టీలకు మద్దతు ఇస్తున్న ఓటర్లు
- ఎవరిని నమ్మాలో తెలియదంటున్న అభ్యర్థులు
- ఇప్పటికీ అంతు చిక్కని ఓటరు నాడి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికలలో ప్రధాన రాజకీయ పార్టీలు ప్రచారాలలో ఒకరిపై ఒకరు మాటల యుద్ధంతో ప్రచారాలు నిర్వహించగా ఎన్నికల నిబంధనలు మేరకు మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు ప్రచారానికి తెరపడింది. కానీ మంగళవారం రాత్రి, బుధవారం ఒక రోజులో ప్రధాన పార్టీల నాయకులు వ్యూహాలు పన్ని వారి వారి గెలుపు కోసం ఎన్నో ప్రయత్నాలు చేయడానికి సిద్ధంగా ఉన్నారు. జగిత్యాల జిల్లాలో జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి మూడు నియోజక వర్గాలు ఉన్నాయి. కాగా ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీల మధ్య తీవ్ర పోటీ నెలకొంది.

# మోడీకి దేశంపై ధ్యాస కాంగ్రెస్‌కు కరెన్సీ కట్టలపై ధ్యాస



2లో...

మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే

**ధర్మపురి, ప్రభాతవార్త :** భారతదేశాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్లాలని భారత ప్రధాని మోడీ నిరంతరం కృషి చేస్తున్నారని, నరేంద్ర మోడీకి నిరంతరం దేశంపై ధ్యాస ఉండగా, కాంగ్రెస్ వారికి కరెన్సీ నోట్లపై ధ్యాస ఉంటుందని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్ నాథ్‌షిండే అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ధర్మపురి నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దతుగా ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం నిర్వహించిన బహిరంగ సభకు ఆయన హాజరై ప్రసంగించారు.

# బండి సంజయ్‌కి అండగా మోడీ



2లో...

నా చర్మం ఒలిచి చెప్పులు కుట్టించినా

# మీ రుణం తీర్చుకోలేను

- కాటన్ వస్త్ర పరిశ్రమను పూర్తి స్థాయిలో ఆదుకుంటా
- విలీన గ్రామాల ప్రజల అభిప్రాయంతో పంచాయితీలుగా మారుస్తా
- సిరిసిల్లలో వరద ముప్పు లేకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మిస్తాం
- వంద సంవత్సరాలు చెప్పుకునేలా అభివృద్ధి చేస్తా
- వారానికి రెండు రోజులు సిరిసిల్లలో అందుబాటులో ఉంటా
- ఎన్నికల ప్రచార రోడ్ షోలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్

**సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 28, ప్రభాతవార్త:** తన చర్మం ఒలిచి చెప్పులు కుట్టించిన రాజకీయంగా తనకు జన్మనిచ్చిన సిరిసిల్ల ప్రజల రుణం తీర్చుకోలేనిదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామరావు అన్నారు.



2లో...

# నా చర్మం ఒలిచి చెప్పులు కుట్టించిన మీ రుణం తీర్చుకోలేను

మొదటి పేజి తరువాయి..

జిల్లా కేంద్రంలో మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. స్థానిక కొత్త బస్టాండ్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు నిర్వహించిన ర్యాలీలో కేటీఆర్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇక్కడి ప్రజలు తనను ఎమ్మెల్యే చేస్తే కేసీఆర్ మంత్రిగా చేశారని దేశం, ప్రపంచంలో ఎక్కడికెళ్ళిన సిరిసిల్ల ఎమ్మెల్యేగా చెప్పుకోవడం గర్వంగా అనిపిస్తుందన్నారు. సిరిసిల్లలో అభివృద్ధి పరంగా ఎంతో సాధించామని అయినప్పటికీ ఇంకా సాధించాల్సి ఉందన్నారు. ఇప్పటి వరకు జరిగింది కేవలం ట్రైలర్ మాత్రమేనని అసలు సినిమా ముందుందన్నారు. తిరిగి డిసెంబర్ మూడు తరువాత సిరిసిల్ల నుంచి సిద్దిపేట, కామారెడ్డి, కరీంనగర్ వరకు రహదారులను నాలుగు లేన్ల రహదారులుగా మారుస్తానని హామీ ఇచ్చారు. కార్మిక, దార్మిక క్షేత్రం సిరిసిల్ల, వేములవాడ రెండు కలిసిపోయాయయని తెలిపారు. సిరిసిల్ల, వేములవాడ, కరీంనగర్ వరకు వచ్చే టర్మ్‌లో రైలు తెప్పిస్తానని తెలిపారు. మద్యమానేరు చుట్టూ అద్భుతమైన టూరిజం హబ్ చేస్తానని, ఐటి హబ్ ఏర్పాటు చేస్తానని, వర్కర్ టూ ఓనర్ పథకం 400 కోట్లతో ఏర్పాటు చేస్తున్నామని, ఆసాముల కోసం యారన్ డిపో ఏర్పాటు చేస్తామని, కాటన్ పరిశ్రమను పూర్తి స్థాయిలో ఆదుకుంటామని కెటిఆర్ హామీ ఇచ్చారు. అభివృద్ధి నా కులమని, సంక్షేమం నా మతమని కులం, మతం కూడుపెట్టదన్నారు. మార్పు కావాలి కాబట్టే తెలంగాణ తెచ్చుకున్నామని కాంగ్రెస్ కొత్తది కాదని చెత్త పార్టీ అంటూ ఆరోపించారు. కరంట్ లేని మార్పు కావాలా.. రైతు బంధు లేని మార్పు కావాలా ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. రేవంత్ రెడ్డి సిరిసిల్లకు వచ్చి కరంట్ వైర్లు పట్టుకుంటే కరంట్ వస్తుందా లేదా తెలుస్తుందని విమర్శించారు. స్కీలు పోయి స్కాంలు వచ్చే మార్పు కావాలా, నీళ్ళు పోయి కన్నీళ్లు వచ్చే మార్పు కావాల అన్నారు. కార్మిక వాడల్లో పట్టాలను హక్కు దారులుగా మారుస్తానని తెలిపారు. మున్సిపల్‌లో విలీనమైన గ్రామాల ప్రజల అభిప్రాయం మేరకు తిరిగి పంచాయితీలుగా మారుస్తానని కెటిఆర్ ప్రకటించారు. వారానికి రెండు రోజులు సిరిసిల్ల ప్రజలు, కార్యకర్తల కోసం సమయం కేటాయిస్తానని తెలిపారు. ఈ వచ్చే టర్మ్‌లో అర్హులైన వారందరికి ఇండ్లు కట్టివ్వాలనేది తన కళగా చెప్పారు. అలాగే అక్షరాస్యతలో వంద శాతం సాదించేందుకు కృషి చేస్తానని తెలిపారు. నేత కార్మికులకు ఉపాది పెంచేందుకు సిరిసిల్లను తిర్పూర్‌లాగా తీర్చిదిద్దుతానని కెటిఆర్ తెలిపారు. టెక్స్‌టైల్ పార్క్‌లో రాయితీలు ఇచ్చి అండగా ఉంటామని, మెడికల్, నర్సింగ్, వ్యవసాయ, పాలిటెక్నిక్, జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలలు తెచ్చానని ఒక యూనివర్సిటీని ఏర్పాటు చేస్తానని తెలిపారు. సిరిసిల్లను దేశంలోనే నంబర్ వన్‌గా అభివృద్ధి చేస్తానని కెటిఆర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అద్యక్షుడు తోట ఆగయ్య, పవర్‌లూం కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి, పట్టణ అద్యక్షులు జిందం చక్రపాణి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గుడ్ల మంజుల బాలకిషన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చీటి నర్సింగరావు, బొల్లి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారానికి తెర.. ప్రలోభాలకు ఎర

మొదటి పేజి తరువాయి..


ఈ నేపథ్యంలో జగిత్యాల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా తాటిపర్తి జీవన్ రెడ్డి, బిఆర్ఎస్ అభ్యర్థిగా వైద్యులు సంజయ్ కుమార్, బిజెపి అభ్యర్థిగా వైద్యురాలు బోగ శ్రావణిలు కాగా, కోరుట్ల అభ్యర్థులుగా బిజెపి అభ్యర్థిగా నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్, కాంగ్రెస్ జువ్వాడి నర్సింగా రావు, బిఆర్ఎస్ అభ్యర్థిగా వైద్యులు కల్వకుంట్ల సంజయ్, అలాగే ధర్మపురి అభ్యర్థులుగా కాంగ్రెస్ అభ్యర్థి వడ్లూరి లక్ష్మణ్ కుమార్, బిఆర్ఎస్ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్, బిజెపి అభ్యర్థిగా ఎస్ కుమార్‌లు తీవ్ర స్థాయిలో ప్రచారాలు నిర్వహించారు. కాగా వీరు గెలుపే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తూ ప్రచారాలు నిర్వహించారు.. ఎన్నికల కోడ్ రాక ముందే ఒక ధపా ఆయా నియోజక వార్గలలో ప్రచారాలు నిర్వహించి అయా పార్టీల మెనిపెస్టోలోని హామీలు ఇచ్చినారు. కాగా జగిత్యాల నియోజక వర్గంలో 2, 31,468 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 1,11,7,20, మహిళలు 1, 19,7,28 మంది ఉన్నారు. 20 మంది ట్రాన్స్ జెండర్స్ ఉన్నారు. కాగా జగిత్యాల నియోజక వర్గంలో మహిళలు 8008 మంది ఎక్కువగా ఉన్నారు. అలాగే కోరుట్ల నియోజక వర్గంలో 2,40,8,55, మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 1,15,0,27, మహిళలు 1,25,824, మంది ఉన్నారు. 4 మంది ట్రాన్స్ జెండర్స్ ఉన్నారు. కాగా కోరుట్ల నియోజక వర్గంలో మహిళ ఓటర్లు 10,797 మంది ఎక్కువగా ఉన్నారు. ధర్మపురి నియోజక వర్గంలో 2,26,880, మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 1,11,1,72,, మహిళలు 1,15,702, మంది ఉన్నారు. 6 మంది ట్రాన్స్ జెండర్స్ ఉన్నారు. కాగా ధర్మపురి నియోజక వర్గంలో మహిళ ఓటర్లు 4530 మంది ఎక్కువగా ఉన్నారు. దీంతో ఈ మూడు నియోజక వర్గాలలో మొత్తం ఓటర్లు 6,97, 003, మంది ఉండగా అందులో పురుషులు 3,37,919, మహిళలు 3,61,254, ట్రాన్స్ జెండర్లు 30 మంది ఉన్నారు. కాగా మహిళ ఓటర్లు మొత్తం 23,3,35 మంది ఎక్కువగా ఉండడంతో ప్రదాన పార్టీల నాయకులు వీరి పై దృష్టి పెట్టి నట్లు సమాచారం. ప్రదాన పార్టీల అభ్యర్థులు ఉదయం గ్రామాలు, సాయంత్రం పట్టణాలు ప్రచారాలునిర్వహించారు. దీంతో మొదటి నుండే పట్టణాలలో, గ్రామాలలో మహిళ సంఘాలు ఎన్ని ఉన్నాయి. ఎంత మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు. అనే వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం. అంతే కాకుండా ఈ మూడు నియోజక వర్గాలలోని పట్టణాలు, గ్రామాలలో కుల సంఘాల పెద్ద మనుషులను కలిసి మాకు మద్దతు ఇస్తే మీకు భూమితో పాటు భవన నిర్మానాన్ని చేసి ఇస్తామని హామీలు ఇవ్వడం, కొన్ని గ్రామాలలో సంఘ భవణాలు ఉంటు వారికి పంక్షణ్ హాల్స్ కట్టిస్తామని హామీలు గుప్పిస్తున్నారు. చేసేది లేక పార్టీల కండువాలు కప్పుకుంటున్నారు. మరో రెండు రోజుల తరువాత మరో పార్టీ నాయకులు వచ్చి మాకు మదదతు ఇస్తు మీకు, మి కులానికి ఎదైన ఇస్తమని తెలుపడంతో ఏపార్టీ వారు ఎక్కువ మొత్తంలో వాగ్దానాలు చేస్తున్న వారికి మద్దతు ఇస్తున్నట్లు సమాచారం. ప్రదాన పార్టీల అభ్యర్థులు ప్రచారాలలో భాగంగా వారి వారి కుటుంబ సభ్యులు ప్రచారాలు నిర్వహిస్తున్నారు. సంజయ్ కుమార్ సతిమని రాదిక ప్రతి రోజు వార్డులలో మహిళ కౌన్సిలర్లతో కలిసి ప్రచారాలు చేసింది. అలాగే జీవన్ రెడ్డి, తమ్ముడు దేవెందర్ రెడ్డి సతీమని విజయ లక్ష్మి, జీవన్ రెడ్డి కుమారుల సతీమనులు తీవ్రస్థాయిలో ప్రచారాలు చేశారు. అలాగే బోగ శ్రావణి బిజెపి క్యాడర్‌తో ప్రచారం చేస్తుంది. కోరుట్ల బిఆర్ఎస్ ఈభ్యర్తి వైద్యులు సంజయ్, తన బార్య, తన తండ్రి ప్రస్తుత ఎమ్మెల్యే విద్యాసాగర్ రావుతో కాంగ్రెస్ అభ్యర్థి జువ్వాడి నర్సింగారావు తన తమ్ముడు కృష్ణరావు తన క్యాడర్‌తో, బిజెపి అరవింద్ బిజెపి క్యాడర్‌తో, ధర్మపురిలో కోప్పుల ఈశ్వర్ తన భార్య, కుతురుతో, కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మణ్ కుమార్ తన భార్యతో, బిజెపిఅభ్యర్థి ఎస్ కుమార్ తన బిజెపి క్యాడర్‌తో తీవ్ర స్థాయిలో ప్రచారాలు చేశారు. ఎదిఎమైె ఎన్నికలు ఒక రోజు గడువు ఉన్నప్పటికి ప్రదాన పార్టీల అభ్యర్థులు మాత్రం ఒక నిమిషం వృదా చేయకుండా పట్టణాలు, గ్రామాలలో ఓటర్లను అకట్టు కోవడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాట్లు సమాచారం..కాగా అభ్యర్థులు ఓటు వేయమని ఓటర్ల ఇంటింటికి తిరుగుతుండగా ఓటర్లు మాత్రం మీకే ఓటు వేస్తామని తెలుతున్నారు కాని ఎలాంటి హామీలు ఇవ్వక పోవడంతో అభ్యర్థులు మాత్రం ఓటర్లు ఎవరికి ఓటు వేస్తారో తెలియని ఓటరు నాడి అంతు పంటే పరిస్థితి లేదని అభ్యర్థులు సందిగ్ద పరిస్థితులలో ఉన్నారు.

## ప్రజలందరూ వారి ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలి

**- ఓట్లను కోరుతూ వచ్చె ఎస్ఎంఎస్‌లపై ఫిర్యాదులను సమర్పించండి**

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ ప్రభాతవార్త:** ప్రజలందరూ తప్పకుండా వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి విజ్ఞప్తి చేశారు. ఓటును వినియోగించుకోకపోయినట్లయితే దానికి ఎటువంటి విలువ ఉండదని, మీరు ఓటు హక్కును వినియోగించుకోవాలనే నిర్ణయం రాబోయే 5 సంవత్సరాల వరకు వర్తిస్తుంది కాబట్టి, ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా నిక్కచ్చిగా మీ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. మంగళవారం నుండి ఈనెల 30వ తేదీ వరకు(48 గంటలు) వరకు ప్రజలకు వచ్చే ఎస్ఎంఎస్ సంక్షిప్త సందేశాలపై 9030172072 ఫోన్ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని, అలాంటి ఫిర్యాదులపై ఐపిసి, ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రచారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మంగళవారం సాయంత్రం 5 గంటల నుండి ఈనెల 30వ తేదీ పోల్ ముగిసే వరకు సైలెంట్ పిరియడ్‌ను పాటించాల్సి ఉంటుందని, అదే విధంగా డ్రై డేకు నిర్వహించిన జిల్లాలో ఉన్నటువంటి అన్ని మద్యం షాపులను మూసివేయడం జరుగుతుందని తెలిపారు. ఇంట్రిగేటెడ్ కంట్రోల్ రూమ్‌ల ద్వారా మరింత పకడ్బందీగా పరిశీలించడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని 1338 పోలింగ్ కేంద్రాలు ఉండగా అందులో 289 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని, తోమ్మిది వందల పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్‌ను, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లను నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాకు వచ్చిన ఏపిక్ కార్డులన్నింటిని ఇప్పటికే అందజేయడం జరుగగా, సోమవారం జిల్లాకు వచ్చిన మరో 6700 ఎపిక్ కార్డుల పంపిణీకి కూడా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. 96 శాతం ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పులను బిఎల్‌ఓల ద్వారా ప్రతి ఇంటికి పంపిణీ చేయడం జరిగిందని, ఓటర్ ఇన్ ఫర్ మెషన్ స్లిప్పుల పంపిణీ ద్వారా బదిలి, చనిపోయిన ఓటర్లను గుర్తించడం జరుగుతుందని, 1.93 శాతం బదిలి, చనిపోయిన ఓటర్లను జిల్లాలో గుర్తించడం జరిగిందని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటుకు సంబంధించిన వివరాలను తెలుసుకోవడానికి ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఓటరు ఇన్ ఫర్మేషన్ స్లిప్ ఓటరుకు అవగాహన కల్పించడానికి మాత్రమే పనిచేస్తుందని, ఎపిక్ కార్డు కాకుండా 12 రకాల ఒరిజినల్ ఫోటో గుర్తింపు



కార్డులలో ఎదో ఒకటి ఓటరు పోలింగ్ కేంద్రానికి తీసుకువెళ్లాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లాలో అంకిత భావంతో స్వీప్ కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా 25 వేల కొత్త ఓటర్లను నమోదు చేయడం జరిగిందని, కళాశాలలో నిర్వహించిన స్వీప్ కార్యక్రమాల ద్వారా 5507 మొదటి సారి ఓటు హక్కును కల్పించడం జరిగిందని తెలిపారు. 21 సంవత్సరాలు నుండి 28 సంవత్సరాలు గల 11200 మంది యువ ఓటర్లును గుర్తించి వారందరికి ఎపిక్ కార్డులను అందజేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో హోంఓటింగ్ 12డి ఫారాలను సమర్పించిన 1195 మంది దివ్యాంగులు, వయోవృద్ధుల ఇళ్లవద్దకే వెళ్లి హోం ఓటింగ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ బుధవారం వరకు అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా జిల్లాలో 5700 మంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోగా, అందులో 5400 మంది మన జిల్లాలకు చెందిన వారని, ఇక్కడ పనిచేస్తూ, మరో జిల్లాలో ఓటు హక్కును కలిగి ఉన్న 1200 మందికి పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని కల్పించడం జరిగిందని తెలిపారు. ఫామ్ 12 సమర్పించకపోవడం, ఎలక్షన్ డ్యూటి ఆర్డర్ జతచేయకపోవడం, బయటటి జిల్లా ఆర్వోల నుండి ఫారం బీ ఇక్కడకు చేరుకోకపోవడం వంటి కారణాల ద్వారా పోస్టల్ బ్యాలెట్‌లో కొంత ఇబ్బందులు సమస్యలు ఎదుర్కొవాల్సి వచ్చిందని తెలిపారు.

## మోడీకి దేశంపై ధాస్య - కాంగ్రెస్‌కు కరెన్సీ కట్టలపై ధ్యాస

మొదటి పేజి తురువాయి..

ఈ సందర్భంగా ఏక్ నాథ్ షిండే మాట్లాడుతూ బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలది కుటుంబ పాలన అని, కుటుంబ పాలన పార్టీలకు చమర గీతం పాడాలని పిలుపునిచ్చారు. నరేంద్రసింగ్ మోడీని ఎదుర్కొవడానికి దేశంలో ప్రతిపక్ష పార్టీలన్ని కూటమిగా ఏర్పడినప్పటికీ మోడీని ఎం చేయలేకపోయారని ఎద్దేవా చేశారు. దేశాన్ని అభివృద్ధి చేయడంలో మోడీ మొదటిస్థానంలో ఉంటే, ప్రతిపక్షాలు అవినీతిలో మొదటిస్థానంలో నిలుస్తున్నారని ఆరోపించారు. దేశ ప్రజల కోసం ప్రధాని ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో హిందువులు అధికంగా ఉన్నారని హిందువులందరూ ఐక్యమత్యంగా ఉంటూ బాజాపా పార్టీకి మద్దతు తెలుపాలని కోరారు. మోసం చేసే పార్టీలకు మద్దతు తెలుపుతారా లేదా దేశానికి ధీమా కల్పిస్తున్న బాజాపా పార్టీకి మద్దతు తెలుపుతారా అనేది ప్రజలే నిర్ణయించుకోవాలని సూచించారు. 9 ఏండ్ల పాలనలో ప్రధాని మోడీ ఒక్క రోజు సైతం సెలవు తీసుకోకుండా దేశ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. మహారాష్ట్రలో డబుల్ ఇంజన్ పాలన నడుస్తుందని అలాగే తెలంగాణలో సైతం డబుల్ ఇంజన్ పాలన నడిస్తే రాష్ట్రం సైతం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ధర్మపురి నియోజకవర్గ బిజెపి అభ్యర్థి ఎస్ కుమార్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాజాపా జాతీయ నాయకులు మురళీధర్‌రావు, బాజాపా అసెంబ్లీ అభ్యర్థి ఎస్ కుమార్, బిజెపి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణరావు, బాజాపా నాయకులు గుజ్జుల రామకృష్ణరెడ్డి, ధర్మపురి నియెజకవర్గానికి చెందిన యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌కి అండగా మోడి

మొదటి పేజి తురువాయి..

**- అన్ని సామాజిక వర్గాలు ఏకమై బిజేపీని గెలిపించండి**

**- కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించండి**

**- రాష్ట్ర ప్రజలకు మంద కృష్ణ మాదిగ పిలుపు**

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎస్సీ వర్గీకరణ పోరాటానికి నాయకుడు మంద కృష్ణ కరీంనగర్ పర్యటనలో సంచలన వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్‌లో బండి సంజయ్‌ను గెలిపిస్తే ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. కనీసం లక్ష మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని ప్రజలను కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌ను గడగడలాడించిన బండి సంజయ్ ఈ యుద్ధంలో సైన్యాధిపతిగా ముందుండి పోరాటాన్ని నడిపించారని కొనియాడారు. బండి సంజయ్‌కు ప్రధాని మోడీ అండ ఉందని, ప్రజల మనిషిగా ఉన్న బండి సంజయ్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలతో పాటు ఓసీ వర్గాలకు కూడా ఉందన్నారు. ఎన్నికల ప్రచారానికి చివరి రోజు మంగళవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కిసాన్ నగర్ మైత్రి కన్వెన్షన్ నుండి బీజేపీ శ్రేణులు మహా బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్ ర్యాలీని బండి సంజయ్, రిటైర్డ్ డీజీ కృష్ణ ప్రసాద్‌లతో కలిసి మంద కృష్ణ మాదిగా ప్రారంభించి మాట్లాడారు. బీసీని సీఎం చేస్తున్నట్లు బీజేపీ ప్రకటించినందున బలహీనవర్గాల నుండి సీఎంగా బండి సంజయ్ కాబోతున్నరని తెలిపారు. దేశ ప్రధానమంత్రి బీసీ, తెలంగాణలో ఇప్పటివరకు బీసీ సీఎం కాలేదన్నారు. జనాభాలో 1, 2 శాతం జనాభా కూడా లేనివాళ్లే 75 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాలకు ముఖ్యమంత్రులుగా పనిచేశారని ఆరోపించారు. కానీ 50 శాతానికైగా ఉన్న బీసీల్లో ఒక్కరిని కూడా సీఎం చేయలేదని, కాంగ్రెస్, టీడీపీ, బీఆర్ఎస్, వైసీపీ సహా అధికారం చెలాయించిన పార్టీలన్నీ బీసీలకు తీవ్రమైన అన్యాయం చేసినట్లే అని వాఖ్యనించారు. ఎస్సీ వర్గీకరణ కోసం 3 దశాబ్దాలుగా మేం పోరాటం చేస్తున్నమన్నారు. సమస్యను పరిష్కరించాల్సిన సమయంలో నాటి ప్రధాని మన్మోహన్ సింగ్‌ను, సోనియాగాంధీని, రాహుల్ గాంధీని కూడా కలిశామని, వర్గీకరణ చేస్తామంటే వారితో వేదిక కూడా పంచుకున్నమని, కానీ చేయలేదన్నారు. ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపిన బీజేపీ పార్టీకి మద్దతు తెలుపుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ ర్యాలీలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై వీడియో కాన్ఫరెన్స్

మొదటి పేజి తురువాయి..

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మంగళవారం ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితీష్ వ్యాస్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయన పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా సమీకృత కలెక్టరేట్ నుంచి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్, డిసిపి ఎం.చేతన పాల్గొన్నారు.



# దొరల తెలంగాణను ప్రజల తెలంగాణగా మనందరం కలిసి మార్చాలి

**- కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



దొరల తెలంగాణను ప్రజల తెలంగాణగా మనందరం కలిసి మార్చాలని కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు మంగళవారం 6వ డివిజన్ ఐబి కాలనీలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్న రామగుండం నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ ఈ ప్రాంత సమస్యలపై, మీ కుటుంబ సభ్యునిగా గత 25 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నానని, ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో నన్ను గెలిపించాలని కోరారు. ఈ ప్రాంత బిడ్డగా, నా చివరి శ్వాస వరకు రామగుండం నియోజక వర్గ అభివృద్ధి కోసం పని చేస్తానని అన్నారు. రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి రామగుండం నియోజక వర్గ ప్రజలకు అండగా ఉంటానని తెలిపారు.

**ఒక్క అవకాశం ఇవ్వండి...**

**ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా**

ఒక్క అవకాశం ఇవ్వండి... ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. మంగళవారం లక్ష్మీనగర్‌లో వ్యాపారస్తులను ఆయన కలుస్తూ ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రాంతాన్ని స్థానిక శాసన సభ్యుడుబొందల గడ్డగా మార్చాడని, ఇతర ప్రాంతాలకు వలస పోయే పరిస్థితి తీసుకు వచ్చాడని ఆరోపించారు. తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని, లక్ష్మీనగర్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. దాదాపు గత 25 సంవత్సరాలుగా సమస్యలపై పోరాటం చేస్తున్న తనకు ఒక అవకాశం ఇచ్చి, చేతి గుర్తుకు ఓటు

# రామగుండం నియోజక వర్గంలో గులాబీ జెండా ఎగరబోతుంది

**- 30వ తేదీన మూడో నెంబర్ కారు గుర్తుపైన ఓటు వేసి గెలిపించండి**

**- రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం నియోజక వర్గంలో బిఆర్ఎస్ పార్టీ గెలువబోతుందని రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం తిలక్ నగర్ డౌన్ నుంచి ప్రధాన చౌరస్తా వరకు బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలోనే ఈ ప్రాంతం అంతా వెనుకబడిపోయిందని, అంతర్గాం స్పిన్నింగ్ మిల్లు మూతపడిపోయిందని, బిపిఎల్ ప్లాంట్ ఇక్కడ ప్రారంభం కాలేదని అన్నారు. గత ఇరవై రోజుల కాలంగా బిఆర్ఎస్‌పార్టీ తనను సోషల్ మీడియాలో కాంగ్రెష్ పార్టీకి చెందిన వాళ్ల దొంగ ప్రచారాలు, దుర్మార్గమైన పోస్టులు పెడుతూ దొంగ ఏడుపులు ఏడుస్తూ సింపతి పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, వారి మాటలు ప్రజలు నమ్మవద్దని అన్నారు. ఎన్నికల్లో ఓటర్లను మభ్య పెట్టేందుకు నోట్ల కట్టలు పంచుతున్నారని వర్గంలో ప్రజల ఓట్లను కొనుగోలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దాచిన డబ్బులు రెండు రోజుల క్రితం ఎన్నికల అధికారులకు దొరికాయని అన్నారు. ఏనాడూ ఈ ఊరి కోసం కానీ ఈ ప్రాంతం కోసం కానీ పట్టించుకోని వాళ్ల దొంగ ఏడుపులను ప్రజలు నమ్మరని అన్నారు. గుండాయిజం, రౌడీ యిజం ప్రోత్సహించే వాళ్లను రామగుండం ప్రజలు నమ్మరని, అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టనున్నారని అన్నారు. సిఎం కెఆర్, మంత్రి కెసిఆర్ నాయకత్వంలో రామగుండం నియోజక వర్గంలో గత 5 ఏళ్ల కాలంలో మెడికల్ కళాశాల, సబ్ రిజిస్టర్ కార్యాలయం, ఇండస్ట్రియల్ పార్క్, సీనియర్ సివిల్ కోర్టు మంజూరు



అన్నారు. రామగుండం నియోజక చేయించామన్నారు. 30వ తేదీన మూడో నెంబర్ కారు గుర్తుపైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, కార్పొరేటర్లు పాముకుంట్ల భాస్కర్, జంజర్ల మౌనిక, జెవి రాజు, కో ఆప్షన్ సభ్యులు చెరుకు బుచ్చిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోపు అయిలయ్య యాదవ్, జిమ్మి బాబు, ఇనుముల సత్యం, నీరటి శ్రీనివాస్, వడ్డేపల్లి శంకర్, కనకం శ్యాంసన్, చెలకలపల్లి శ్రీనివాస్, దొమ్మేటి వాసు, ముప్పిడి సత్యప్రసాద్, ఇరుగురాళ్ల శ్రావణ్, మేకల అబ్బాస్, మేతుకు దేవరాజ్, అనుముల కళావతి, భూరుగు వంశీకృష్ణ తదితరులున్నారు.

# రాష్ట్రంలో, రామగుండంలో అభివృద్ధికి పట్టం కట్టండి

గోదావరిఖని, ప్రభాతవార్త.



రాష్ట్రంలో, రామగుండంలో అభివృద్ధికి పట్టం కట్టాలని, ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ఓటు వేసి కెసిఆర్‌ను హ్యాట్రిక్ సిఎంగా చేయాలని బిఆర్ఎస్ లీగల్ సెల్ రామగుండం నియోజక వర్గ బిఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. మంగళవారం గోదావరిఖని బిఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నియోజక వర్గ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి జవ్వాజి శ్రీనివాస్ మాట్లాడారు. అభివృద్ధిలో తెలంగాణ అన్ని రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా ఉందని అన్నారు. రామగుండంలో సింగరేణి వైద్య కళాశాల, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, సబ్ రిజిస్టర్ కార్యాలయం, సింగరేణి అద్దె భవనంలోకొనసాగుతున్న కోర్టుల స్థానంలో 26కోట్లతో 6 కోర్టు భవనాలు, 6 న్యాయ మూర్తులకు నివాస భవనాలు శారదనగర్‌లో శంకుస్థాపన జరిగి నిర్మాణం ప్రారంభం అయ్యి 6 నెలల్లో అందుబాటులోకి రానుందని అన్నారు. స్థానికుడు కోరుకంటిచందర్‌కు ఓటు వేసి మరోసారి గెలిపించి, రామగుండాన్ని అన్ని రంగాల్లో ముందుకు సాగేలా నియోజక వర్గ ప్రజలంతా పట్టం కట్టాలని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో లీగల్ సెల్ ఉపాధ్యక్షులు నడిపల్లి కిషన్ రావు, ఉపాధ్యక్షుడు దేశెట్టి అంజయ్య, సలహాదారులు దాదా సలాం, కుమార్, ముచ్చకుర్తి, గోషిక ప్రకాష్‌సానం మురళీ, పులిపాక ప్రవీణ్, గాజుల రాజ్‌కుమార్, సిరిమల్ల అనిల్, వేల్పుల అరుణ్ కుమార్ తదితరులున్నారు.

## అడవిరంగాపురంలో ఇంటింటా ప్రచారం

దుగ్గొండి, నవంబర్ 28, ప్రభాతవార్త

మండలంలోని అడవిరంగాపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటా ప్రచారం చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి బొట్టును పెట్టి పెద్ది సుదర్శన్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొండెం రమాదేవి విజేందర్‌రెడ్డి బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రతి నిరుపేదకు రాష్ట్ర ముఖ్యమంత్రి అండగా నిలిచారన్నారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా నిరంతరం శ్రమించాలన్నారు. సింగతి కార్తిక్, మాజీ ఎంపిటిసి సింగతి రజిత రాజన్న, భూంపల్లి రజినీకర్‌రెడ్డి పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కానిస్టేబుల్ సస్పెన్షన్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ధర్మపురి పోలీస్ స్టేషన్ నందు పనిచేస్తున్న కానిస్టేబుల్ నెంబర్ 2038 బి.శేఖర్‌నాయక్ తన నివాసం ఉంటున్న ఇంటి దగ్గర ఉన్న మహిళ ఇంటికి అర్ధరాత్రి వెళ్లి అసభ్యంగా ప్రవర్తించి భయభ్రాంతులకు గురిచేయడం జరిగింది.బాధితురాలు ఫిర్యాదు మేరకు ధర్మపురి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగింది.విచారణ జరిపి సస్పెండ్ చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ మేరకు సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు.మహిళల రక్షణకు మొదటి ప్రాధాన్యతను ఇచ్చే పోలీస్ శాఖ మహిళలపై జరిగే అఘాయిత్యాలను,హింస చర్యలను సహించేది లేదని అన్నారు. మహిళలు,యువతులు,ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా సంప్రదించాలని,నేరుగా సంప్రదించలేని వారు 8712670783,డయల్ 100కు సమాచారం ఇవ్వగలరు.మీ యొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు.ఏ స్థాయిలో ఉన్నవారు అయిన సరే మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## పిల్లలు కలుగడం లేదని ఉరేసుకోని వ్యక్తి ఆత్మహత్య

**-కొండాపూర్‌లో ఘటన**

కోనరావుపేట,ప్రభాతవార్త:



పెండ్లి చేసుకోని 25 ఏళ్లు గడుస్తున్న పిల్లలు కలుగడం లేదని, వ్యక్తి చెట్టుకు ఉరేసుకోని ఆత్మహత్య చేసుకున్న ఘటన కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామంలో మంగళవారం చోటు చేసుకొంది. ఘటనకు సంబంధించిన ఎస్సై అంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కదిరే దేవయ్య(45)అనే వ్యక్తి చెట్టుకు ఉరేసుకోని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. పెండ్లి అయినప్పటికి పిల్లలు కలుగడం లేదనే బెంగతో కొద్ది రోజులుగా మద్యానికి బానిసైయ్యాడు. పిల్లలు లేకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురై గ్రామ శివారులోని బుచ్చి దొర మామిడితోట వద్ద గల నమిలినార చెట్టుకు నైలాన్ తాడుతో ఉరేసుకోని ఆత్మహత్యకు పాల్పడినట్లు పేర్కొన్నారు. భార్య బీరవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అంజనేయులు వివరించారు.

## ఆటో డ్రైవర్‌కు యేడాదిన్నర జైలు శిక్ష

**-రూ.2 వేల జరిమాన**

**-సిరిసిల్ల ప్రిన్సిపల్ జ్యూడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ తీర్పు**

కోనరావుపేట,ప్రభాతవార్త

అతివేగంగా ఆటో నడిపి ఒకరి మృతికి కారణమై, పలువురికి గాయాలకు గురిచేసిన ఘటనకు బాధ్యుడిని చేస్తూ యేడాదిన్నర జైలు శిక్షతో పాటు జరిమానను సిరిసిల్ల ప్రిన్సిపాల్ జ్యూడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ ప్రవీణ్ తీర్పు ఇచ్చినట్లు ఎస్సై డి. అంజనేయులు పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కోనరావుపేట మండలం మర్తన్‌పేట గ్రామంలో 2015 సెప్టెంబర్ 2న సిరిసిల్ల నుంచి మండల కేంద్రానికి ప్రయాణికులతో వెల్లుతున్న ఆటో ఏపీ 15 వై 9742 తీపిరి మహేందర్ అతి వేగంగా నడపడంతో మర్తన్‌పేట గ్రామ శివారులో గల బావిలో ఆటో పడింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న పిట్టల రామస్వామి అక్కడిక్కడే మృతి చెందగా, పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. అప్పటి సర్పంచ్ తిరుపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న ఎస్సై మాలకొండ రాయుడు , అదేవిధంగా దర్యాప్తు అధికారి రాజ్‌కుమార్ గౌడ్ పూర్తి చేసి చార్జ్ సీటు దాఖలు చేవారు. కోర్టు కానిస్టేబుల్ మోహన్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా, పూర్వపరాలను పరిశీలించిన మీదట ప్రమాదానికి కారణమైనా మహేందర్‌కు యేడాదిన్నర జైలు శిక్షతో పాటు రూ 2 వేల జరిమాన విధిస్తున్నట్లు సిరిసిల్ల ప్రిన్సిపల్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ప్రవీణ్ తీర్పును ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. కాగా అతివేగంగా, అజాగ్రత్తగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై అంజనేయులు హెచ్చరించారు.

# తెలంగాణలో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

## ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

రాయికల్, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రాబోతుందని జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని రామాజీపేట్, వడ్డెలింగాపూర్, చింతలూర్, బొర్నపల్లి, కుమ్మరిపల్లి గ్రామాల్లో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకుడు జీవన్‌రెడ్డి అసత్య ప్రచారాలు చేస్తున్నాడని, ఆయన మాటలను నమ్మొద్దన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్‌లు పెరుగుతాయని, సిలేండర్ తగ్గించి 4వందలకే ఇస్తామన్నారు. ప్రతి నెల సన్న బియ్యంతో పాటూ ఆరోగ్యరక్ష పథకం కింద పేదలకు 15లక్షల వైద్య అందిస్తామన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలుపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంధ్యారాణి, జడ్పీటీసీ జాదవ్‌అశ్విని, మార్కెట్ కమిటీ చైర్మెన్ రాణి, మండలాధ్యక్షుడు శ్రీనివాస్, సర్పంచ్‌లు రమాదేవిమోహన్, రవి, శ్రీనివాస్, లత, రాజు, స్వప్న, వెంకటేశ్వర్‌రెడ్డి, నాగరాజు, కవిత, తదితరులు పాల్గొన్నారు.

# అరవింద్‌కు ఎన్నికల్లో సరైన బుద్ధి చెబుతాం

కోరుట్ల, ప్రభాతవార్త



ఈ ఎన్నికల్లో కోరుట బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ధర్మపురి అరవింద్‌కు సరైన బుద్ధిచెబుతామని కౌన్సిలర్ దాసరి సునీతరాజశేఖర్, నాయకులు మెలుమూరి రాజమురళిలు అన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమా వేశంలో వారు మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థి అరవింద్ తన అహంకా రపూరిత విధానాలు అవలంభి స్తుండడం, కార్యకర్తలు, నాయకు లకు సరైన విలువ ఇవ్వకపోవడంతో తీవ్ర అసహనానికి గురైయ్యా మన్నారు. వార్డు ప్రజల సమస్యలను తన దృష్టికి తీసుకెళ్తే ఎగతాళి చేసి పట్టించుకోలేదన్నారు. పద్మశాలీ, మున్నూరుకాపు, ముదిరాజ్‌ల కులాల మధ్య చిచ్చుపెట్టిన ఆటలాడు తున్నారన్నారు. తాము పార్టీకి రాజీనామా చేశామని పత్రిక విలేకర్లకు చెబుతే తమకు ఫోన్ చేసి ఎంతకు అమ్ముడు పోయారని కించపరిచే విధంగా మాట్లాడారన్నారు. కేంద్ర మంత్రి అమిత్‌షా కార్యక్రమంలో తమకు చెల్లని పాసు ఇచ్చి కార్యక్రమం నుండి పోలీసులు బయటకు పంపే విధంగా చేశారన్నారు. బీజేపీ పార్టీ దేశం కోసం, ధర్మకోసం పనిచేస్తుందన్న నినాదంతో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పార్టీ కోసం నిబద్ధతో పనిచేశామని, అరవింద్ విధానాలతో తాము చాలా ఇబ్బందులకు గురయ్యామన్నారు. ఈ ఎన్నికల్లో పద్మశాలీలంతా ఏకమై ధర్మపురి అరవింద్‌ను భారీ మెజార్టీతో ఓడగొడుతా మన్నారు. తన వ్యవహారిక శైలితోనే పార్టీ రాజీనామా చేశామని, వార్డులోని వరద సమస్యలను పరిష్కరిస్తామని ఎమె ల్సీ కవిత హామి ఇస్తే వార్డు ప్రజల శ్రేయస్సు కోసం బీఆర్ఎస్ పార్టీలో చేరామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, నాయకులు బాజన్న తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన టిఆర్ఎస్ విస్తృత ప్రచారం

ఎలిగేడు,ప్రభాతవార్త :



పెద్దపల్లి ఎమ్మెల్యే దారి మనోహర్‌రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎలిగేడు,ధూళికట్ట,సూల్తాన్‌పూర్,నర్సాపూర్ ర్యాకేల్‌దేవ్‌పల్లి, ముప్పిరితోట,లాలపల్లె,నర్సాపూర్ గ్రామాల్లో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ధూళికట్ట గ్రామంలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో 100 మందితో బైక్ ర్యాలీ నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటికి వెళ్లి అభ్యర్థించారు. పెద్దపల్లి అభివృద్ధి ప్రదాత దాసరి మనోహర్ రెడ్డిని మూడోసారి గెలిపించాలని ప్రతిపక్ష పార్టీలు చెప్పే గ్యారంటీలను నమ్మవద్దని ఓటర్లకు వివరించారు.మంగళవారంతో ప్రచారం ముగుస్తుండడంతో గ్రామ గ్రామాణ టిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు దాసరి గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగ రేణుక రాజనర్సయ్య, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి,ఎలిగేడు మాజీ ఎంపిపి కవ్వంపల్లి లక్ష్మీ దుర్గయ్య,సర్పంచి విజేందర్‌రెడ్డి,నాయకులు రమేష్‌గౌడ్, బత్తిని శ్రీనివాస్‌గౌడ్,మహేందర్, సత్యం,కుమార్,ప్రవీణ్, రాజు,పోచయ్య, బద్దం తిరుపతిరెడ్డి,మారం కోమురయ్య,మెరుగు రాజు,కనకయ్య,బాసంపెల్లి వినోద్‌లతో పాటు కార్యకర్తలు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విజయమ్మ 5వ వర్ధంతి

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సతీమణి స్వర్గీయ విజయమ్మ 5వ వర్ధంతి మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం గోదావరి ఒడ్డున వైకుంఠ ధామంలో నిర్మించిన విజయమ్మ స్మారక చిహ్నాన్ని పూల దండలతో అలంకరించారు. విజయమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే చందర్, ఆయన కుటుంబ సభ్యులు కొడుకు కోడలు మణిదీప్, స్నేహిత, కుమార్తె ఉజ్వల, విజయమ్మకు పూలతో నివాళి అర్పించారు.

# ముగిసిన ఎన్నికల ప్రచారం

## - ప్రారంభమైన కాసుల పంపకాలు

చందుర్తి, ప్రభాతవార్త.

మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు ఎన్నికల ప్రచారం ముగియడంతో పోటీలో ఉన్న అభ్యర్థులుకాసుల పంపకాలపై దృష్టి సారించారు. గ్రామాల్లో ఆయా పార్టీల నాయకులు గ్రామాల్లోఓట్ల కోసం అంఛనా వేసి పంపకాలను ప్రారంభించారు. పోటీలో ఉన్న ప్రధాన పార్టీల వారు ఒక్కొక్క ఓటుకు 1500 నుంచి 2500 వరకు పంపిణీ చేశారు. గ్రామంలో ఓటు వేసే నమ్మకం ఉంటే ఓటరుకు మాత్రమే నగదునుఅందజేశారు. కొన్ని గ్రామాల్లో కుల సంఘాలకు లక్ష రూపాయల చొప్పన అందజేశారు. మహిళా సంఘాలకు 20 నుంచి 25వేల వరకు పంపిణీ చేశారు. సోమవారం రోజునే ఓటర్లకు పంపిణీ చేసే డబ్బు గ్రామాలకు చేరింది. ముందుగా ఒక పార్టీ వారు పంపిణీ చేసిన అనంతరం మరో పార్టీ వారు డబ్బులు పంపిణీ చేశారు. వివిధ పార్టీ నాయకులు మహిళల ఓట్లపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సాధారణ ఎన్నికలు ఖరీదుగా మారినాయని చెప్పక తప్పదు. ఒక్కొక్క అభ్యర్థికి 20 నుంచి 30 కోట్ల వరకు ఓటర్లకు పంపిణీ చేసినట్లు సమాచారం. డబ్బుల పంపిణీతో పాటు మగవాళ్లకు మద్యం పార్టీలను పంపిణీ చేశారు. పోటీలో ఉన్న అభ్యర్థులు పోటాపోటీగా డబ్బులు పంపిణీ చేయడంతో ఓటర్లు ఎవరికీ తీర్పు ఇస్తారో అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# రసమయి బాలకిషన్‌కి తమ సంపూర్ణ మద్దతు

## - అంబేద్కర్ సంఘం నాయకులు

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

బిఆర్ఎస్ అభ్యర్ది రసమయి బాలకిషన్ కే తమ సంపూర్ణ మద్దతు అని అంబేద్కర్ సంఘం నాయకులు అన్నారు.కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో మండల అంబేద్కర్ సంఘం మండల అద్యక్షులు పారునంది జలపతి ఆద్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మానకొండూర్ నియోజక వర్గంలో దళితుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు.దళితుల అబివృద్ది కోసం నిత్యం పాటు పడుతున్న రసమయి బాలకిషన్ గారిని భారీ మోజారీతో గెలిపించి సీఎం కేసీఆర్ కు బహుమతి ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాతంగి లక్ష్మణ్,వంతడుపుల సంపత్,పారునంది జలపతి,కిన్నెర అంజి,వంశి,గూడ తిరుపతి,సముద్రాలమల్లేష్ తదితరులు పాల్గోన్నారు.

# కోరుట్ల వార్త



# గడప గడపకు కాంగ్రెస్

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని గడిబురుజు కూరగాయల మార్కెట్ ప్రాంతంలో నాయకులు ఎంబేరి సత్యనారాయణ ఆధ్వర్యంలో జువ్వాడి నర్సింగరావును గెలుపించాలని కోరుతూ గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ తన తండ్రి జువ్వాడి రత్నాకర్‌రావు చేసిన పనులతో కోరుట్ల అభివృద్ధి చెందిందని, 4సార్లు ఎమె ల్యేగా గెలిచిన విద్యాసాగర్‌రావు కోరుట్లకు చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొదటి ఏడాదిలోనే 2లక్షల ఉద్యోగాల భర్తీ, ముత్యంపేట్ షుగర్ ఫ్యాక్టరీ పునరుద్దరణ, కాంగ్రెస్ విజయబేరిలో యాత్రలో కాంగ్రెస్ అగ్రతనే రాహుల్‌గాంధీ, హాథ్ సే హాథ్ జోడో యాత్రలో తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 6గ్యారెంటీలు ప్రకటించారన్నారు. మహాలక్ష్మీ పథకం, రైతు భరోసా పథకం, గృహజ్యోతి పథకం, ఇందిరమ్మ ఇళ్లు పథకం, యువ వికాసం పథకం, చేయూత పథకాల వంటి ప్రకటించారన్నారు. తెలంగాణ ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో ఒకటైన 5వందలకే సిలేండర్ ప్రకటించిన తర్వాత కేసీఆర్ గత 10ఏళ్లలో అధికారంలో ఉండి ఇవ్వని కేసీఆర్ 4వందలకే సిలేండర్‌ని ఇప్పుడు ఏ విధంగా ప్రకటిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నయీం, చెన్న విశ్వనాథం, కవిత, భూమయ్య, అమరేందర్, అజయ్, ఆకాస్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు

ఎలిగేడు,ప్రభాతవార్త :

పీడిత ప్రజల హక్కుల కోసం సామాజిక న్యాయం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప స్ఫూర్తి ప్రదాత మహాత్మ జ్యోతిరావు పూలే అని బిఎస్పి నాయకుడు కనకం విజయ్ అన్నారు. మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే వర్థంతి పురస్కరించుకొని ఎలిగేడు మండలం నర్సాపూర్ అంబేద్కర్ భవనం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1827 ఏప్రిల్ 14న మహారాష్ట్రంలో తెనుగు కులములు జన్మించి సామాజిక అసమాన తలపై అలుపెరుగని పోరాటం చేసిన సాంఘిక సంస్కర్త జ్యోతిరావు పూలే అన్నారు. బ్రాహ్మణీయ సమాజంలో నిన్న వర్గాలకు చదువుకునే అధికారం లేదని గ్రహించి తన భార్య సావిత్రిబాయిపూలేకు చదువు నేర్పించి దేశంలోని మొట్టమొదటిసారిగా స్త్రీలకు విద్యను అందించిన గొప్ప వ్యక్తి జీవిత చరిత్రను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కలువల సతీష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన బిజెపి నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త.

కాంగ్రెస్ నాయకులు షరీఫ్ ఆధ్వర్యంలో అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లికి చెందిన 15 మంది బిజెపి పార్టీ నాయకులు మంగళవారం రామగుండం నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సమక్షంలో కాంగ్రెష్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. కాంగ్రెస్‌పార్టీతోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని పార్టీలో చేరామని వారు తెలిపారు. అదేవిధంగా ముర్మూర్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు పెసరి సురేష్ ఆధ్వర్యంలో ముర్మూర్ గ్రామానికి చెందిన ముదిరాజ్ కుల బాంధవులు కాంగ్రెస్ పార్టీకి మద్ధతు తెలుపుతూ మంగళవారం రామగుండం నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్కాన్‌సింగ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు.

# శరీర ధారుడ్యానికి ఓపెన్ జిమ్‌లు

- నియోజకవర్గంలో ప్రతి పల్లెను అభివృద్ధి చేశా
- మళ్లీ రెండోసారి అవకాశం ఇవ్వండి
- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్


జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

శరీర ధారుడ్యానికి ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేశామని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణంలోని మున్సిపల్ పార్కులో వాకింగ్ చేస్తున్న వాకర్స్‌ను మంగళవారం కలిసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జగిత్యాల పట్టణంలో చేసిన అభివృద్ధి,అందించిన కార్యక్రమాలను వాకర్స్‌ను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటు అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ వాసులు శారీరకంగా ధృడంగా ఉండేందుకు పట్టణంలో పలు ప్రాంతాల్లో ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేశామని,పార్కులను అభివృద్ధి చేశామని,జగిత్యాల పట్టణాన్ని అన్ని రంగాల్లో అన్ని పట్టణాల కంటె ఎక్కువగా అభివృద్ధి చేశామన్నారు.జగిత్యాల పట్టణంలో సరైన విధంగా క్రీడా ప్రాంగణాలు లేవని,కేవలం ఒకే ఒక్క స్టేడియం ఉండేదని,దీనిని దృష్టిలో ఉంచుకొని పట్టణంలో పలు ప్రాంతాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశామన్నారు. జగిత్యాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని,ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తున్న తనను మరోసారి ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో ధరూర్ క్యాంపు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, వాకర్స్,స్థానికులు పాల్గొన్నారు.మధ్యాహ్నం ఎమ్మెల్సీ ఎల్.రమణతో కలిసి జగిత్యాల పట్టణంలో మేరు సంఘం వారితో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.అదే విధంగా 17వ వార్డులో ప్రచారం నిర్వహించి ఓటు అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు,బిఆర్ఎస్ నాయకులు,వాకర్స్,వార్డు ప్రజలు,మేరు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీ పథకాలు అమలు చేస్తాం

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి,ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని,కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు,ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం ధర్మపురి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం ముందు ప్రమాణం చేశారు. ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాల యాన్ని దర్శించ ుకున్న అనంతరం లక్ష్మణ్‌కుమార్ కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల గురించి బాండ్ పేపర్‌పై రాసి,వాటిని చదువుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నృసింహుడి సాక్షిగా అట్టి పథకాలను హామీ ఇస్తానని ప్రమాణం చేశారు.ధర్మపురి నియోజకవర్గ ప్రజలు తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నిజాయితీగా తన బాధ్యతను నిర్వహిస్తానని హామీ ఇచ్చారు.అలాగే ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. సందర్భంగా ఆయన వెంట కాంగ్రెస్‌పార్టీ నాయకులు అనిల్,సంగనబట్ల దినేష్,వేముల రాజేష్,కౌన్సిలర్లు సంగనబట్ల సంతోషి,జక్కు పద్మ,తదితరులు పాల్గొన్నారు.

# మేరు సంఘం ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలో మేరు సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేరు సంఘం ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరించిన ఎమ్మెల్సీ ఎల్.రమణ,ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు,మేరు సంఘం కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన అదనపు ఎస్పీ జనార్ధన్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

మెడికల్ సెలవులో నుండి తిరిగి వచ్చిన జిల్లా ఆర్మడ్ రిజర్వ్ (ఎఆర్) అదనపు ఎస్పీ ఆర్.జనార్ధన్‌రెడ్డి మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.



# ఎన్నికల విధులు నిర్వహించిన సిబ్బందికి మరుసటి రోజు సెలవు మంజూరు చేయాలి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జిల్లాలో సాధారణ అసెంబ్లీ ఎన్నికల విధులలో పాల్గొంటున్న సిబ్బంది ఎన్నికల ప్రక్రియ మరుసటి రోజు ప్రత్యేక సాధారణ సెలవు మంజూరు చేయాలని,టిఎస్టీయు టిఎఫ్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు తీరుకోవెల శ్యామ్‌సుంధర్,అంబటి భూమేశ్వర్,జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.తేది 29,30లలో ఎన్నికలు విధులలో నిమగ్నం అయి ఓటింగ్ రోజు ప్రక్రియ తర్వాత సిబ్బంది దూరప్రాంతాల నుండి వచ్చిన సిబ్బంది ఇంటికి చేరే సరికి అర్థరాత్రి ఒంటి గంట లేదా రెండు గంటలు అయ్యే అవకాశం ఉంటుంది.కాబట్టి మరుసటి రోజు ఉదయం పాఠశాలకు హాజరయ్యేందుకు ఇబ్బందిగా ఉంటుంది.కావున డిసెంబర్ 1న ప్రత్యేక సాధారణ సెలవు మంజూరు చేయాలని ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

# మేరు సంఘం ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలో మేరు సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేరు సంఘం ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరించిన ఎమ్మెల్సీ ఎల్.రమణ,ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు,మేరు సంఘం కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

# టిబిసి జెఏసి ఆధ్వర్యంలో జ్యోతిరావుపూలే వర్థంతి

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

టిబిసి జెఏసి జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జ్యోతిరావుపూలే వర్థంతిని నిర్వహించారు.ఈ సందర్భంగా టిబిసి జెఏసి రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ చేతుల మీదుగా పదిమంది పేదలకు స్వెటర్లు,బ్లాంకెట్లు అందజేశారు.అనంతరం హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహనీయుడు పూలే అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రప్రధాన కార్యదర్శి బందారి విజయ్,ఉపాధ్యాక్షుడు సింగం భాస్కర్,జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు లక్ష్మణ్,శివ ప్రసాద్,మహిళా జెఏసి జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి,ఉమ్మడి జిల్లా విద్యార్థి జెఏసి అధ్యక్షుడు దోనూరి భూమాచారి,జిల్లా అధ్యక్షుడు ఆర్.కిరణ్‌కుమార్,నాయకులు వి.ప్రకాష్,దేవేంధర్,నారాయణ,హన్మండ్లు,గంగాధర్,అనిల్‌కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపల్లిలో 144 సెక్షన్ అమలు

- పార్టీలకు సంబంధించిన కార్యకలాపాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు
- గొల్లపల్లి ఎస్సై నరేష్ కుమార్

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల ప్రజలకు ఎస్సై నరేష్‌కుమార్ పలు సూచనలు జారీ చేశారు.అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా పార్టీలకు సంబంధించిన కార్యకలాపాలు చేపట్టకూడదని,మధ్యం,డబ్బు సరఫరా, గుంపులు గుంపులుగా కూడుట, తిరుగుట,తదితర కార్యక్రమాలు చేపడితే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగు తుందని, పోలీసులకు సహకరిం చాలని, అనుమానస్పద వ్యక్తులు కనబడితే పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు.

# లక్ష్మి నృసింహుడికి రూ.2 లక్షలు విలువ చేసే వెండి బహుకరణ

ధర్మపురి,ప్రభాతవార్త :



హైదరాబాద్‌లో స్థిరపడిన ధర్మపురికి చెందిన దామోదరాం సుధాకర్‌రావు,సంఘమిత్ర దంపతులు ధర్మపురి శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయానికి రూ.2 లక్షలు విలువచేసే వెండి సామాగ్రిని మంగళవారం బహుకరించారు.2 కిలోల వెండితో తయారుచేసిన శ్రీ లక్ష్మినరసింహస్వామి వారికి స్వామి పాదాల రూపంలో తయారుచేసిన ప్లేటును తయారు చేయించి దేవాలయంలో మంగళవారం పూజలు నిర్వహించిన దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న చేతుల మీదుగా ఆలయానికి బహుకరించారు.సందర్భంగా అర్చకులు దాతలకు స్వామివారి శేష వస్త్రంతో పాటు ప్రసాదాన్ని అందించారు.

# టిఆర్ఎస్ గెలుపును ఎవరు ఆపలేరు

**పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి**

ఎలిగేడు,ప్రభాతవార్త :





తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన చేస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీల నాయకులు అసత్య ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని పెద్దపల్లిలో టిఆర్ఎస్ గెలుపును ఎవరు ఆపలేరని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా దాసరి మాట్లాడుతూ అభివృద్ధి అంటేనే టిఆర్ఎస్,టిఆర్ఎస్ అంటేనే అభివృద్ధి అని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై కేంద్ర ప్రభుత్వమే అవార్డు ఇస్తూ రాష్ట్ర పర్యటనలు ప్రభుత్వంపై అస్సత్య ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకోవాలని చూస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దని ఇతవు పలికారు. ఇదే గ్రామానికి చెందిన నాయకుడు ఐదేళ్ల శాసన సభ్యుడిగా పనిచేసిన కాలంలో కరెంటు రాక ఎప్పుడు వస్తుందో తెలియక రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డ పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులు పంట పొలాల్లోనే ఉండి పొలాలు పారక పాములు కరిచి ఎంతో మంది రైతులు చనిపోయిన ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక 24 గంటల విద్యుత్ అందిస్తున్న ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అన్నారు. 50 లక్షలు నిధులతో అభివృద్ధి పరిచామని తెలంగాణ ప్రభుత్వం వచ్చాక రైతుబంధు,రైతు బీమా కళ్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్,కేసీఆర్ కిట్లు దళిత బంధు బీసీ బంధు పెన్షన్లు అందిస్తూ ప్రతి ఇంటికి లబ్ధి చేకూరేలా టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా రంజక పాలన సాగిస్తుందన్నారు. కొంతమంది నాయకులు ప్రభుత్వంపై బురద జల్లి లాభపడాలని చూస్తున్నారని ప్రజలు అభివృద్ధిని చూసి ఓట్లు వేస్తారని తెలిపారు. సీనియర్ టిఆర్ఎస్ నాయకుడు సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ఏమీ చేయలేని కాంగ్రెస్ అభ్యర్థి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ప్రజలను మోసం చేస్తున్నారని శివపల్లి అభివృద్ధిని ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేశారో తెలుపాలని సవాల్ విసిరారు. మీ ఆశీర్వాదంతో పెద్దపల్లి ఎమ్మెల్యే గెలిపిస్తే పెద్దపల్లి నియోజకవర్గాన్ని మీ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగా రేణుక రాజనరసయ్య,ఎంపిటిసి తూడి లక్ష్మీ మురళి,వార్డు సభ్యులు పొన్నాల సౌజన్య స్వామి,పద్మ,మాజీ ఎంపిపి తూడి తిరుపతి,టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి,రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ నర్నేని సుధాకర్‌రావు,టిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు కప్పల ప్రవీణ్, నాయకులు దేవేందర్,డింగి రాజు,కవ్వంపల్లి దుర్గయ్య,నాతరి పోచయ్య,కవ్వంపల్లి అనిల్, సత్యం,టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పొన్నాల అనిల్‌కుమార్,టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు రంగారావు,రైతు సమన్వయ సమితి గ్రామ కోఆర్డినేటర్ రవీందర్‌రావులతో పాటు టిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మా బిడ్డను గెలిపించుకుంటాం

**ఎలబోతారం గ్రామస్థులు** సైదాపూర్,

ప్రభాత వార్త:

సైదాపూర్ మండలం ఎలబోతారం గ్రామంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కోయడ రాజేందర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా హుస్నాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీష్ కుమార్ ను గెలిపించాలని మేనమామ వేముగంటి భాస్కర రావు, సైదాపూర్ బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఒరుగంటి దేవేంద్ర ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మన ఊరు అభివృద్ధిలో ముందుకు సాగాలంటే బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేయాలని, ప్రతి ఇంటికి అభివృద్ధి ఫలాలు అందాయని, ఇంకా అందుతాయని, అన్ని వర్గాల ప్రజలకు అందు బాటులో ఉండి ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తాడని ఆయన అన్నారు. హుస్నాబాద్ నియోజక వర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సతీష్ కుమార్ మన ఊరు ఆడబిడ్డ కుమారుడు అని, మన ఇంటి బిడ్డగా భావించి టిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మ్యాకల శిరీష ముకుందా రెడ్డి, మాజీ సర్పంచ్ మారబోయిన శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నమిడ్ల రవీందర్, నమిండ్ల రాజు, మిడ్డిదొడ్డి సుధాకర్, నమిండ్ల బాబు, ములుగు రాములు, బావు రాజయ్య, నూనె సంతోష్, ములుగు హరీష్, నమిడ్ల సంపత్, పోడేటి ఎల్లయ్య, బిఆర్ఎస్ పార్టీ, కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.



# గంభీరావుపేట మండలంలో 144 సెక్షన్

**ఎస్సై మహేష్**

గంభీరావుపేట, ప్రభాతవార్త:

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గంభీరావుపేట మండలంలో మంగళవారం సాయంత్రం 5 గంటల నుండి 144 సెక్షన్ అమల్లోకి వచ్చిందని ఎస్సై మహేష్ తెలిపారు. పోలింగ్‌కు 48 గంటల నుంచి నిషేద అజ్ఞలు అమలున్నట్లు వివరించారు. వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు ఎట్టి పరిస్థితిల్లోను ఎన్నికల ప్రచారం నిర్వహించకూడదని కీలక ఆదేశాలు జారిచేసినట్లు వెల్లడించారు. ఇతర నియోజకవర్గాల నుంచి ప్రచారాలకు వచ్చినవారు వారి స్వస్థలాలకు వెళ్లిపోవాలని సూచించారు. లేని పక్షంలో ఎన్నికల నిబంధన అనుసరించి చర్యటు తప్పవన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రతీ ఒక్కరు విధిగా పోలీస్ నియమనిబంధనలు పాటించాలని కోరారు.

# కెటిఆర్ వాహనం తనిఖీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా గంభీరావుపేట మండలం పెద్దమ్మ చెక్‌పోస్టు వద్ద మంగళవారం కెటిఆర్ వాహనాన్ని తనిఖీ చేశారు. కామారెడ్డిలో రోడ్‌షో ముగించుకుని రోడ్డు మార్గాన సిరిసిల్ల రోడ్‌షోకు వెళ్తున్న కెటిఆర్ వాహనాన్ని కామారెడి-సిరిసిల్ల సరిహద్దులోని పెద్దమ్మ స్టేజీ నందు ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద కెటిఆర్ వాహనాన్ని సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తనిఖీలో చెక్‌పోస్టు సిబ్బంది పాల్గొన్నారు. మరో 24 గంటల్లో పోలింగ్ జరుగాల్సి ఉండగా చెక్‌పోస్టు మార్గంలో దారిన వెళ్లే ప్రతీ వాహనాన్ని సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేశారు.



# మెట్‌పల్లి వార్త



## జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండలంలోని జడ్పిహెచ్ఎస్ సాతారాం పాఠశాలకు చెందిన బాలపెల్లి రవీనా 10వ తరగతి విద్యార్థిని జిల్లా స్థాయిలో జరిగిన ఎస్‌జిఎఫ్ లాంగ్ జంప్ పోటీల్లో అండర్ 17 బాలికల విభాగంలో ప్రథమ బహుమతి పొంది జోనల్ స్థాయికి ఎంపికవ్వగా, లాంగ్ జంప్ అండర్ 14 బాలికల విభాగంలో ఎనిమిదవ తరగతి విద్యార్థిని బుర్రి శిరీష మూడవ స్థానం, బాలుర ట్రిపుల్ జంప్ పోటీల్లో అండర్ 17విభాగంలో పదవ తరగతి విద్యార్థి కె.శ్రీకాంత్ మూడవ స్థానం సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు ఎన్.శ్రీహరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ క్రీడల్లో విద్యార్థులు రాణించాలని జిల్లా స్థాయిలో విద్యార్థులు రాణించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, పిఈటి రాజేష్, ఎస్ఎంసి చైర్మెన్, ఎస్ఎంసి వైస్‌చైర్మెన్, గ్రామ నాయకులు, తదితరులు

## గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలో మోతె తాళ్లలో గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ ,ఎమ్మెల్సీ ఎల్.రమణ,మాజీ మంత్రి రాజేశంగౌడ్,లైబ్రరీ చైర్మన్ డా.చంద్రశేఖర్‌గౌడ్. అంతకుముందు ఎల్లమ్మదేవిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ 5 సంవత్సరాల్లో ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో రోడ్లు తాగునీరు సాగునీరు కుల సంఘ భవనాలతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందజేసే సంక్షేమ ఫలాలను అందజేశానని పేర్కొన్నారు.మరోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే దాసరి గెలుపు కోసం బైక్ ర్యాలీ చేసిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు

జూలపల్లి,ప్రభాతవార్త :

ఎమ్మెల్యే దాసరి గెలుపు కోసం బైక్ ర్యాఈ,ఈ మేరకు మంగళవారం రోజున జూలపల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో గ్రామశాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దాసరి పిలుపు మేరకు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు పెద్దపల్లిలో ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డితో ర్యాలీగా వెళ్లడానికి భారీ సంఖ్యలో బయల్దేరి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు పూరెల్ల గంగయ్యగౌడ్,యూత్ అధ్యక్షులు తోగరు నరేష్,మాజీ మండల అధ్యక్షుడు కొండపల్లి కృష్ణమూర్తి,సింగిల్ విండో డైరెక్టర్స్ ఉయ్యాల వెంకటేష్‌గౌడ్,మద్దెల స్వామి,మాజీ ఉపసర్పంచ్ అంజయ్య,మార్కెట్ డైరెక్టర్ తోగరు శ్రీనివాస్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కరేటే లక్ష్మణ్,గ్రామశాఖ అధ్యక్షుడు జెల్లీ కనకయ్యయాదవ్,మద్దెల నరేష్,తోట వెంకన్న,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# పదేండ్లలో డబుల్ బెడ్ రూంలు రాలే..రేషన్ కార్డులు ఇయ్యలే...

**మండలంలో జోరుగా శ్రీధర్‌బాబు ఎన్నికల ప్రచారం**

రామగిరి-ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే అన్ని వర్గాలకు మేలు జరిగిందని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అన్నారు.రామగిరి మండలంలోని వెంకట్రావ్‌పల్లి, పెద్దంపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలోని కార్యకర్తలు,ప్రజలు,మహిళలు శ్రీధర్ బాబుకి ఘనస్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ పిట్టలదొర మాటల ప్రభుత్వంలో పదేండ్లలో డబల్ బెడ్ రూంలు రాలేదని,రేషన్ కార్డులు ఇవ్వలేదని ఈ చేతగాని ప్రభుత్వం మాటలకే పరిమితం తప్పా ఆచరణలో శూన్యం అన్నారు.కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి రాగానే మహాలక్ష్మీ పథకంతో పాటు ప్రతి ఇంటికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్,రేషన్ కార్డు ఉన్న ప్రతి మహిళకు 2500 నగదు,500లకే గ్యాస్,రైతులకు 2లక్షల రుణమాఫీ,ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 10 లక్షల వైద్యం అందించడంతో పాటు విద్య,వైద్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు.ఇందిరమ్మ పథకం ద్వారా ఇళ్ళు లేని నిరుపేదలకు 5 లక్షలతో ఇళ్ళ నిర్మాణం చేపడుతుందని,మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,రైతు భరోసా పథకం ద్వారా రైతులకు,కౌలు రైతులకు ఎకరాకు 15 వేలు,వ్యవసాయ కూలీలకు 12వేలు,వరి క్వింటాల్ కు 500 బోనస్,యువ వికాసం ద్వారా విద్యార్థులకు 5లక్షల విద్య భరోసా ఋణం,చేయూత పథకం ద్వారా 4000 పింఛన్ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.కాబట్టి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరు సపోర్ట్ చేయాలని,మరోసారి అత్యధిక మెజార్టితో నన్ను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కుట్రలను తిప్పి కొట్టాలి

**- పుట్ట మధును మరోసారి ఆశీర్వదించాలి..**

**-బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్ ఈద శంకర్ రెడ్డి**

రామగిరి-ప్రభాతవార్త



కన్పించే అభివృద్ధిపై ఆలోచన చేయాలని,ఐదేండ్లకొకసారి ఓట్ల కోసం వచ్చేటోళ్ళను నమ్మి మోసపోవద్దని,కారు గుర్తుకు ఓటేసి పుట్ట మధూకర్ ను ఆశీర్వదించాలని బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్ ఈద శంకర్ రెడ్డి అన్నారు. రామగిరి మండలం సుందిళ్ళ లో కమాన్‌పూర్ మార్కెట్ కమిటి చైర్మన్ దాసరి రాజలింగు ఆద్వర్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ కు ఓటు వేసి గెలిపించాలని ప్రచారసభ నిర్వహించారు.ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్ ఈద శంకర్ రెడ్డి పాల్గొని మాట్లా డుతూ నాలుగేండ్లు ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే అనేక అభివృద్ధి పనులు చేసిన చరిత్ర పుట్ట మధూకర్ దే అన్నారు.ఆనాడు ఎమ్మెల్యేగా ఈనాడు జెడ్పీచైర్మన్ గా నిరంతరం మంథని ప్రాంత ప్రజల సంక్షేమం కోసం కృషి చేశారన్నారు.తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకం అందేలా చేశారని వారు తెలిపారు.ఒక్కసారి అవకాశం కల్పిస్తే నాయకులుగా కాకుండా మీ సేవకులుగా పనిచేశారని,ప్రతి పేదకుటుంబానికి తమవంతు సాయం అందించామన్నారు.ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి తనవంతు సాయం అందించడంతో పాటు తనతల్లీ పేరునా ఏర్పాటు చేసిన ట్రస్టు ద్వారా అనేక సేవలు అందించారని గుర్తు చేశారు.మళ్ళీ ఎమ్మెల్యేగా గెలిపిస్తే మీ బిడ్డల భవిష్యత్ బాధ్యతలు తీసుకుంటారని భరోసా ఇస్తున్నారని,అలాంటి నాయకుడిని దూరం చేసుకోవద్దని వారు కోరారు.మన ఓట్లతో అనేక ఏండ్లు పరిపాలన చేసిన కాంగ్రెస్ పాలకులు ఏనాడు మన గురించి పట్టించుకోలేదని,మన ఆకలి,కష్టాలు తీర్చాలనే ఆలోచన చేయలేదని వారు విమర్శించారు.అనంతరం బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫేస్టో తో పాటు పుట్ట మధు మేనిఫేస్టో ను వివరిస్తూ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటి పథకాలు పక్కగా అమలు చేస్తాం

**- గరీబ్ లక్ష్మన్ కుమార్‌ను ఆదరించండి**

**- ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లక్ష్మణ్‌కుమార్**

పెగడపల్లి - ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీని ఆదరించండి... అభివృద్ది చేస్తాం, ఆరు గ్యారంటీ పథకాలు పక్కగా అమలు చేస్తామని గరీబ్ లక్ష్మన్ కుమార్‌ను ఆదరించాలని ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లక్ష్మణ్‌కుమార్ ఓటర్లను వేడుకున్నారు. మండల కేంద్రంలో లక్ష్మణ్‌కుమార్ ఎన్నికల ప్రచారం మంగళ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు లక్ష్మణ్ కుమార్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేపట్టిన అభివృద్ధి పనుల గురించి ఆయన ప్రజలకు తెలిపారు. ఆరు గ్యారంటీ పథకాలతో కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్తుందని ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఐదు సార్లు ఓడిపోయానని ఓటర్లు ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో క్యాంపెనింగ్ జాయింట్ కన్వీనర్ గజ్జెల స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, సర్పంచ్ తాటిపర్తి శోభరాణి, ఎంపిటిసీ సభ్యులు కడారి సుప్రియ తిరుపతి, సింగసాని విజయలక్ష్మీ స్వామి, మార్కెట్ కమిటి మాజీ మండల అధ్యక్షులు ఒరుగల శ్రీనివాస్, నాయకులు అక్కనపెల్లి కుమార్, అమిరిశెట్టి మల్లారెడ్డి, తాటిపర్తి ప్రభాకర్ రెడ్డి, ఇస్లావత్ రవి నాయక్. నంది మల్లారెడ్డి, తడగొండ రాజు, పూసాల తిరుపతి, కొమురయ్య, చెట్ల కిషన్, కుంచె రాజేందర్, మల్లేశం, చాట్ల భాస్కర్, మద్దెల సుధీర్, పటేల్ సత్యనారాయణ రెడ్డి, కట్ల సత్తయ్య, కొండ మధుసూదన్, దీకొండ మహేందర్, జీలా రాకేష్ యాదవ్, వద్లూరి ప్రవీణ్‌కుమార్, సుంకరి రవి, మాదారపు శ్రీధర్ రావు, కొండ రామగౌడ్, అశోక్ రెడ్డి, ఎల్లయ్య, చంద్రయ్య, తొటు గంగాధర్,మధుకర్, నాంపెల్లి, సతీష్ గౌడ్, శేఖర్, శ్రీనివాస్, రాయమల్లు తదితరులు ఉన్నారు.

# ఇమామ్‌లకు గౌరవ వేతనం ఇచ్చిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుంది

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.




భారత దేశంలోనే మొట్టమొదటిసారిగా ఇమామ్‌లకు గౌరవ వేతనం ఇచ్చిన ఘనత బిఆర్ఎస్ ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కుతుందని బిఆర్ఎస్ మాజీ కో ఆప్షన్ సభ్యుడు గౌస్ పాషా అన్నారు. మంగళవారం యైటింక్లయిన్‌కాలనీ ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ 23వేల కోట్లతో మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేసి మైనారిటీలకు ఉచిత విద్యను అందిస్తున్నారని అన్నారు. పేదింటి ఆడబిడ్డల పెళ్ళిళ్లకు షాది ముబారక్ ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తున్నారని అన్నారు. యైటింక్లయిన్‌కాలనీలో మైనారిటీల కోసం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రత్యేక చొరవ తీసుకని ఉర్దూ లైబ్రరీ, షాదిఖానా ఏర్పాటుకు నిధులు మంజూరు చేశారని అన్నారు. మైనారిటీల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌ను హ్యాట్రిక్ సిఎంగా కోరుకంటి చందర్ రెండవ సారి ఎమ్మెల్యేగా ఈ నెల 30న జరిగే ఎన్నికలలో కారు గుర్తుకు మూడవ నెంబర్ బటన్ నొక్కి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఎండి.పాషా, మౌలానా సహాబాజ్, సదర్ ఎండి.సలీయుద్దీన్, అబ్దుల్ ఫిరోజ్, ఎండి.షఫీ, షఫీ అమ్మజీద్‌లు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిరథోత్సవం

రుద్రంగి ప్రభాతవార్త :



రుద్రంగి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్స వాల్లో భాగంగా స్వామి వారి రథోత్స వం మంగళవారం ఘనంగా జరిగింది. ఆధ్యాత్మిక చింతన, భక్తుల గోవిందనామ స్మరణల మధ్య శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి రథోత్స వ వేడుకలు నిర్వహించారు. రథంపై ఉంచిన స్వామి వారి ఉత్స వమూర్తుల విగ్రహాలకు ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయం నుండి ప్రారంభమైన ఊరేగింపు గామ పురవిధుల గుండా కొనసాగింది. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి రథానికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చెర్మన్ కొమురె శంకర్, నాయకులు అంబటి గంగాధర్, దాసరి గంగారాజం, ఆకుల వెంకటి, ఇప్ప మల్లేశంలతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొనారు.

# అభివృద్దిని చూసి బిఆర్ఎస్‌ను గెలిపించండి

పెగడపల్లి - ప్రభాతవార్త :

అభివృద్దిని చూసి బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని బిఆర్ఎస్ నాయకులు మద్దులపల్లి, వివిధ గ్రామాలలో మంగళవారం ఇటింటా ప్రచారం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి అధ్యక్షులు లోక నిర్మల మల్లారెడ్డి, మండల అడ్వైజర్ కమిటి అధికార ప్రతినిధి ఐరుగురాల ఆనందం, ఎంపిటిసీ సభ్యులు గుర్రం స్వాతి తిరుపతి రెడ్డి, సర్పంచ్ గుర్రం అనూష మల్లారెడ్డి, నాయకులు కిషన్, ఐరుగురాల అజేయ్, సొల్లేటి సంతోష్, పెంటల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



# మంథనిలో 2018 పునరావృతం కానుందా

- విజయశాంతి బహిరంగ సభ సక్సెస్‌తో కాంగ్రెస్ శ్రేణుల్లో సంతోషం

**మంథని - ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ప్రచారానికి చివరిరోజైన మంగళవారం నాడు కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెన్ మాజీ ఎంపి విజయశాంతి బహిరంగ సభ ఊహించిన దానికన్న ఎక్కువగా విజయవంతం కావటంతో 2018 సెంటిమెంట్ పునరావృతం అవుతుందని మంథని నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు భావిస్తున్నారు. సరిగ్గా 5సంవత్సరాల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయశాంతి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు విజయం కోసం ఎన్నికల ప్రచారానికి చివరిరోజున వచ్చి నిర్వహించిన బహిరంగకు అనూహ్యంగా ప్రజలు తరలివచ్చి సభను ఘనవిజయం చేయటంతోపాటు అదే ఊపుతో ఎన్నికల్లో శ్రీధర్‌బాబును 18వేల మేజార్టీతో గెలిపించారు. ప్రస్తుతం కూడ మంథనికి ముఖ్యమంత్రి కెసిఆర్ సభ తరువాత ఎన్నికల ప్రచారానికి చివరిరోజున మంథనికి వచ్చి బహిరంగసభలో పాల్గొనగా ఈ సభకు ప్రజలు తండోప తండాలు తరలివచ్చి ఊహించిన దానికన్న ఎక్కువగా జనం పాల్గొని విజయవంతం చేయటంతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం వెల్లివిరిసింది. ఈసారి కూడ తమ నాయకుడు శ్రీధర్‌బాబు భారీ మెజార్టీతో ఘనవిజయం సాధిస్తాడని కాంగ్రెస్ శ్రేణులు బాహటంగా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. మంథనికి విజయశాంతి బహిరంగ సభ నిర్వయం కావటంతోనే ఈ సభను కాంగ్రెస్ నాయకులు సెంటిమెంట్ సభగా భావించారు. గతంలో లాగానే సభ సక్సెస్ కావటంతో ఇక విజయమే తరువాయి అంటు కాంగ్రెస్ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.



## గంగాధర మండలంలో మాడల్‌పోలింగ్ కేంద్రాలుగా ఏర్పాటు

**గంగాధర,ప్రభాతవార్త:** గంగాధర మండలం కేంద్రం జిల్లాపరిషత్, మధురానగర్ గ్రామం ప్రభుత్వ జూనియర్ కాలేజి పోలింగ్ కేంద్రాలను మాడల్‌పోలింగ్ కేంద్రాలుగా కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఎంపికచేసినట్లు గంగాధర మండల అభివృద్ధి అధికారి మహోత్ర తెలిపారు. ఈ పోలింగ్ కేంద్రాలను ఆకర్షనీయంగా అలంకరణలో బతుకమ్మ,రంగోళీ ,సెల్ఫీక్ పాయింట్,ప్రధానాద్వారం వద్ద కమాన్ మహిళలు ఎన్నికలకు సంబంధించిన ప్లేకార్డులు కూడిన ఎడ్లబండ్లు పేయింటింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మొదటి 20 మంది ఓటర్లకు ప్రత్యేక ఆహ్వానం పలుకడం జరుగుతుందని అన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కమీషనర్



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** ఈ నెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను సుల్తానాబాద్ మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున్ గౌడ్ పరిశీలించారు. ఎన్నికల సందర్భంగా ఓటు హక్కు వినియోగించుకునే ప్రతి ఒక్కరికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పించామని, పోలింగ్ జరిగే కేంద్రాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేశామని, ఎఎన్ఎంలు అందుబాటులో ఉంటారని, పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వినియోగించుకునే వృద్ధులు, వికలాంగులు ఎవరైనా ఉంటే వారికి వీల్ చైర్లు అందుబాటులో ఉంటాయని అన్నారు. వారిని సురక్షితంగా ఓటు వేసేలా తమ సిబ్బంది, సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు. ఆయన వెంట పలువురు అధికారులున్నారు.

## రామగుండంలో ముగిసిన ఎన్నికల ప్రచారం

- ఉత్కంఠ భరితంలో అభ్యర్థులు
- చివరి నిమిషం వరకు ప్రచారం కొనసాగించిన నాయకులు





**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం అసెంబ్లీ నియోజక వర్గంలో మంగళవారం సాయంత్రం 5గంటల వరకు ఎన్నికల ప్రచారానికి తెరపడింది. రామగుండంలో అభ్యర్థులు మాత్రం ప్రధాన అభ్యర్థులు అయిన కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు ఎవరికి వారే గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తునే ఉత్కంఠ భరితంగా ఉన్నట్లుగా కనిపిస్తుంది. ఎన్నికల ప్రచార సమయంలో చివరి నిమిషం వరకు అభ్యర్థులు సమయాన్ని ప్రచారానికి వినియోగించుకున్నారు. రామగుండం బిఆర్ఎస్ అభ్యర్థి బైక్ ర్యాలీ నిర్వహించి గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలిచిన ఐదు సంవత్సరాల కాలంలో ఆయన హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ఈసారి తనకు మరో అవకాశం ఇవ్వాలని కోరారు. కారు గుర్తుకు ఓటు వేసి రెండవసారి తనను గెలిపిస్తే ముచ్చటగా మూడవసారి ముఖ్యమంత్రిగా కెసిఆర్‌ను బలపరుస్తానని ఆయన అన్నారు. కెసిఆర్ ద్వారానే రాష్ట్రంలో బంగారు తెలంగాణ సాధ్యమవుతుందని, పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని మరీ మరీ కోరారు. కాగా కాంగ్రెస్ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ చివరి రోజైన మంగళవారం నాడు రామగుండం కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో సుడి గాలి పర్యటన చేశారు. అనేక డివిజన్లలో సభలు సమావేశాలు నిర్వహించి ప్రజలు తనకు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. బిజెపి అభ్యర్థి కందుల సంధ్యారాణి, స్వతంత్ర అభ్యర్థి సామర్లు సత్యనారాయణ కూడా చివరి రోజు ప్రచారాన్ని కొనసాగించారు. ఎన్నికల ప్రచారం ముగియడంతో గోదావరిఖని చౌరస్తాతోపాటు పట్టణమంతా నిశ్శబ్ధంగా మారింది. ఏ కార్నర్‌లో చూసిన డిజె సౌండ్‌లు, ఆట పాటలతో హోరెత్తిన ప్రచారాలు మొత్తం మీద ఇప్పటి వరకు సోషల్ మీడియా ప్రభావం తప్పితే పరిస్థితులు అదుపులో ఉన్నట్లు పోలీసు వర్గాలు తెలుపుతున్నాయి. గోదావరిఖని చౌరస్తాలో వన్‌టౌన్ సిఐ ప్రమోద్ రావు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు.

## ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపుతా

- బిఆర్ఎస్ అభ్యర్థి సంజయ్‌కుమార్




**కోరుట్ల, ప్రభాతవార్త:** ఈ ఎన్నికల్లో తనను ఆశీర్వదిస్తే.. పెద్ద ఎత్తున అభివృద్ధి చేసి చూపుతానని కోరుట్ల బిఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ నుండి ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి ఆదుకున్నారన్నారు. రైతుబంధు, రైతు బీమా, దళితబంధు, కళ్యాణలక్ష్మీ, సీయం రిలీఫ్‌ఫండ్ వంటి పథకాలు ప్రజాధారణ పొందాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కావడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మూడో సారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ అధికారం చేపట్టబోతుందని, కోరుట్ల ఎమ్మెల్యేగా సంజయ్‌కుమార్ ఘన విజయం సాధిస్తున్నాడన్నారు. కోరుట్ల నియోజకవర్గం ఇప్పటికే అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని, మరింత అభివృద్ధి చేస్తామన్నారు. బీజేపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ కేసీఆర్, కేటీఆర్‌లను నోటికి వచ్చినట్లు దూషిస్తూ మాట్లాడడం సబబు కాదన్నారు. ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలుపించాలని కోరుట్ల నియోజకవర్గ ప్రజలను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సింగిరెడ్డి నారాయణరెడ్డి, కాశిరెడ్డి మోహన్‌రెడ్డి, గుండోజి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మక్కాన్‌సింగ్‌ను గెలిపిస్తే మిత్తితో సహా ఇప్పిస్తా

- గోదావరిఖని సభలో ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులకు హామీ ఇచ్చిన తీన్మార్ మల్లన్న
- సభలో పాల్గొన్న కాంగ్రెస్ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్
- ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సినీ నటుడు, ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్ శివారెడ్డి



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌ను గెలిపిస్తే ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులకు మిత్తి (వడ్డీ)తో సహ ఇప్పిస్తామని తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్) హామీ ఇచ్చారు. మంగళవారం నాడు గోదావరిఖని చౌరస్తాలో జరిగిన రోడ్డు షో కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ ఉద్యమం అనంతరం ఏర్పాటైన రాష్ట్రంలో కెసిఆర్ పరిపాలన పూర్తి అవినీతి మయంలో మునిగిందని, కెసిఆర్‌ను తప్పించాలని, రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఆయన అన్నారు. రామగుండం విషయంలో కూడా ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారని ఆయన ఆరోపించారు. ఈ ప్రాంతంలోని ఆర్ఎఫ్‌సిఎల్ ఉద్యోగాలను అమ్ముకోవడంతోపాటు ఇసుక, బూడిద, అక్రమ వ్యాపారాలు చేస్తూ కోట్లది రూపాయలు సంపాదించుకున్నాడని ఆయన తెలిపారు. భూ కబ్జాలకు పాల్పడి ల్యాండ్ సెటిల్‌మెంట్లు చేస్తూ అక్రమ సంపాదనకు పాల్పడుతున్నాడని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా ఆర్ఎఫ్‌సిఎల్‌లో కాంట్రాక్టు ఉద్యోగాలను పర్మినెంట్ ఉద్యోగాల పేరుతో విద్యావంతులైన నిరుద్యోగులను మోసం చేసి, వందలాది మంది యువకుల వద్ద కోట్లది రూపాయలు వసూలు చేశారని ఆయన ఆరోపించారు. ఆర్ఎఫ్‌సిఎల్ ఉద్యోగాల కుంభ కోణంలో ఒక దశలో ఎమ్మెల్యే చందర్‌తో తాను సవాల్ చేసి ఆయన ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులను తన ముందు ఉంచేందుకు గోదావరిఖనికి వస్తున్న తరుణంలో మార్గం మధ్యలో పోలీసులు ఆపి తనను అక్రమంగా అరెస్ట్ చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. చాలా మంది యువకులు ఆర్థికంగా నష్టపోయిన ఉద్యోగాలు లేక విసిగి వేసారి కొందరు యువకులు ఆత్మహత్యలకు పాల్పడగా, ఒక యువకుడు ఆత్మహత్య చేసుకొని మృతి చెందినట్లు ఆయన ఉదహరించారు. రామగుండంలో ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఇంత అవినీతి, అక్రమాలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా స్పందించకపోవడం ప్రజలు గమనించాలని ఆయన ఆక్షేపించారు. అవినీతి పరులకు టికెట్లు ఇవ్వడం వలన వందల కోట్ల రూపాయలు పంపిణీ చేస్తున్నారని, చందర్ కూడా ఓటుకు పది వేల రూపాయలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని ఆ డబ్బు తీసుకోవాలని ప్రజలను కోరారు. ప్రజల నుంచి అక్రమంగా సంపాదించిన డబ్బును చందర్ స్వార్థం కోసం పంపిణీ చేస్తున్న డబ్బును ఓటు మాత్రం కాంగ్రెస్ పార్టీకి వేయాలని ఆయన కోరారు. రాష్ట్రంలోని ప్రజలందరూ కూడా ఇందిరమ్మ రాజ్యం కావాలని కోరుతున్నారని, రామగుండం ప్రజలు కూడా ఇందిరమ్మ రాజ్యంకు మద్దతు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజలు కోరుకుతున్న తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటికీ కెసిఆర్ కుటుంబ పాలన సాగిస్తూ అవినీతికి పాల్పడుతున్నాడని ఆయన ఆరోపించారు. దేశంలోనే అతి పెద్ద ఎత్తిపోతల పథకాన్ని నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లోని బ్యారేజీలు ఎక్కడికక్కడ నడవలేని స్థితికి వచ్చాయని, మరికొన్ని రోజుల్లో కాళేశ్వరం ప్రాజెక్ట్ కనబడకుండా పోతుందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. రైతులకు ఉచిత కరెంట్ పేరుతో ఇంట్లో వెలుగుతున్న కరెంట్ బుగ్గలపై అధికంగా బిల్లులు వేసి దోపిడీ చేస్తున్నారని ఆయన తెలిపారు. కెసిఆర్ నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లు ఎవరైనా పొందారా అని సభకు హాజరైన ప్రజలను ప్రశ్నించగా, ఎవరం తీసుకోలేదని, ఎవరికీ ఇవ్వలేదని ప్రజలు ముక్తకంఠంతో చెప్పారు. చేతి గుర్తుకు ఓటు వేసి రాష్ట్రంలో ప్రజలు కోరుకున్న తెలంగాణ మద్దతు ఇవ్వాలని ఆయన ప్రజలను కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ మాట్లాడుతూ రామగుండంలో తనకు అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు. తాను ఎన్నికైతే ఎలాంటి అవినీతికి పాల్పడకుండా ఉంటానని, ప్రజల కోసం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతానని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న సినీ నటుడు, ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్, రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ సన్నిహితుడు శివారెడ్డి మాట్లాడుతూ రాజ్‌ఠాకూర్ భాయ్‌ని ఈ సారి తప్పకుండా గెలిపించాలని ప్రజలను అభివాదం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్, మహంకాళి స్వామి, బొంతల రాజేష్, కట్కూరి ధనుంజయ్, గట్ల రమేష్ తదితరులున్నారు. కాగా ఈ బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 12 రకాల ప్రత్యామ్నాయ ఫొటో గుర్తింపు కార్డులలో ఏదో ఒక దానిని చూపెట్టి ఓటు వేయవచ్చు

- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) లేకుంటే 12 రకాల ప్రత్యామ్నాయ ఫోటో గుర్తింపు కార్డులలో ఏదో ఒక దానిని చూపెట్టి తమ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఎన్నికల కమీషన్ కల్పించిందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎపిక్ కార్డు లేని వాళ్లు ఆధార్ కార్డు, ఎంజిఎన్ఆర్ఇజిఎ జాబ్ కార్డు, బ్యాంక్, పోస్ట్ ఆఫీస్ వారిచే జారీ చేసిన పాస్ పుస్తకాలు, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, ఎన్‌పిఆర్ కింద ఆర్‌జిఐ జారీ చేసిన స్మార్ట్ కార్డు, పాస్ పోర్టు, ఫొటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పిఎస్‌యులు, పబ్లిక్ లిమిటెడ్ సంస్థల ఉద్యోగులకు ఫొటోతో జారీ చేసిన ఐడి కార్డు, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు జారీ చేసిన ఐడి కార్డు, ప్రత్యేక వైకల్యం ఐడి కార్డులలో ఏదో ఒక దానితో ఓటు వేయవచ్చని తెలిపారు. అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కును ఎన్ని పనులున్నా పోలింగ్ రోజు నవంబర్ 30న సమయం కేటాయించి తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

# కమలాపూర్ రోడ్ షోలో కౌశిక్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**- ఎమ్మెల్యేగా గెలిపిస్తే 3న విజయోత్సవ ర్యాలీ.. లేకుంటే 4న మా కుటుంబ శవయాత్ర**

**- భావోద్వేగానికి గురైన బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు రేపు 30న గురువారం జరిగే శాసనసభ ఎన్నికలలో మీ బిడ్డగా ఆశీర్వదించి, ఎమ్మెల్యేగా గెలిపిస్తే 3న విజయోత్సవ ర్యాలీ ఉంటుందని, లేకుంటే 4న మా కుటుంబ శవయాత్రలో మీరు పాల్గొనాలని హుజురాబాద్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి భావోద్వేగంలో సంచలన వ్యాఖ్యలు చేసారు. మంగళవారం హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండల కేంద్రంలో చివరి రోజు ఏర్పాటు చేసిన రోడ్ షో కార్యక్రమానికి ఆశేశంగా ప్రజలు తరలివచ్చారు. కౌశిక్‌రెడ్డి తన భార్య శాలినిరెడ్డి, తన కూతురు శ్రీనిక, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ నేను మీ అందరికి సేవ చేసుకుని, జీవించాలన్న ఆశయంతో రెండోవ సారి ఎమ్మెల్యేగా బిఆర్ఎస్ పార్టీ తరుపున పోటీలో నిలబడ్డ, ఇప్పటికి పలు మార్లు మీ అందరిని ఓట్లు అభ్యర్థించ.. ఈ ఒక్కసారి మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించండి అంటూ కౌశిక్‌రెడ్డి ఓటర్లకు చేతులెత్తి అభివాదం చేసారు. ఇప్పుడున్న ఎమ్మెల్యేకు 20 సంవత్సరాలు అవకాశం ఇచ్చారని, తనకు ఒక్క అవకాశం ఇచ్చి చూడాలని మీ అందరి కడుపులో తలపెట్టి శిరస్సు నమస్కారం చేస్తూ వేడుకుంటున్నాను. ప్రజలందరూ పెద్ద ఎత్తున ఆశీర్వదిస్తే 3వ తేదిన ఎమ్మెల్యేగా విజయాత్ర నిర్వహించుకుందామని, లేనిపక్షంలో 4వ తేదిన మీరందరు నేను, నా భార్య, నా కూతురు, మేము ముగ్గురం కమలాపూర్ బస్టాండ్‌లోనే ఉరివేసుకుంటామని మా శవయాత్రలో పాల్గొనల్సి ఉంటుందని, తీవ్ర భావాద్వేగానికి లోనయ్యారు. ప్రజల చేతుల్లో నా రాజకీయ జీవితం ఉందని, మమ్మల్ని చంపుకుంటారో.. మీ బిడ్డలుగా సాదుకుంటారో.. మీరే ఆలోచించుకోవాలని కౌశిక్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాబోతున్నదని, హైట్రిక్ ముఖ్యమంత్రిగా కేసిఆర్ మూడోసారి బాధ్యతలు చేపట్టబోతున్నాడని కౌశిక్‌రెడ్డి జోస్యం చెప్పారు. గడిచిన 10 సంవత్సరాలలో కేసిఆర్ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు రైతులకు ఉచిత కరెంట్, రైతుబంధు, రైతుభీమా వంటి పథకాలు ప్రవేశపెట్టాడని ఆయన గుర్తు చేసారు. పొరపాటున కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కష్టాలు మొదలవుతాయని, రైతులు అరిగోసపడుతారని కౌశిక్ అన్నారు. ఉప ఎన్నికలలో ఈటల రాజేందర్‌ను గెలిపిస్తే రెండున్నర సంవత్సరాలు గడిచిన తట్టెడు మట్టి పోయలేదని, మండిపడ్డారు. ప్రజలు ఇకనైన ఆయన ముసలి కన్నీరు చూసి, మళ్లి ఓటు వేసి మోసపోవద్దని, మీ బిడ్డగా మీ వాకిట్లో నిలిచి, సేవ చేసుకునే తనని ఎమ్మెల్యేగా గెలిపిస్తే కమలాపూర్‌ను మున్సిపాలిటీగా మార్చి దత్తత తీసుకుంటానని కౌశిక్‌రెడ్డి ప్రజలకు భరోసా ఇచ్చారు. ఒక వ్యక్తి ఏడుసార్లు ఓటు వేసారు.. మీ బిడ్డగా ఒక్కసారి నాకు అవకాశం ఇవ్వాలని, మిమ్మల్నందరిని వేడుకుంటున్నాను. అవ్వ, తల్లి మీకు దండం పెడుతా.. ఒక్కసారి మీ బిడ్డగా ఆశీర్వదించండి.. ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే నా మొఖం మీకు చూపెట్టను అంటూ కౌశిక్‌రెడ్డి ప్రజలకు చేతిలెత్తి నమస్కరించారు. కౌశిక్‌రెడ్డి చేసిన ఆసక్తికర వ్యాఖ్యలపై నియోజకవర్గంలోని ఓటర్లు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. రాజకీయాలలో గెలుపు, ఓటములు సహాజమని, ఓటు వేయకపోతే చనిపోతానని అనడం తమ మనస్సులను కలిచివేసిందని పలువురు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ పేరాల సంపత్‌రావు, ఎంపిపి తడకరాణి శ్రీకాంత్, జెడ్పిటిసి కళ్యాణి లక్ష్మణ్‌రావు, సర్పంచ్ కట్కూరి విజయ, తిరుపతిరెడ్డి, వైస్ ఎంపిపి శైలజ అశోక్, బిఆర్ఎస్ సీనియర్ నేతలు తక్కల్లపల్లి సత్యనారయణరావు, మాట్ల వెంకటేశ్వర్లు, ఇంద్రాసేనారెడ్డి, ప్రతీప్‌రెడ్డిలతో పాటు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# మంత్రి హరీష్‌రావు వల్లే రైతు బంధు ఆగింది





**- కాంగ్రెస్‌తోనే తెలంగాణకు భవిష్యత్తు.. కాంగ్రెస్ మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ మంత్రి తన్నీరు హరీష్‌రావు చేసిన అనుచితమైన వ్యాఖ్యల వల్లనే రాష్ట్రంలో రైతుబంధు ఆగిపోయిందని, కాంగ్రెస్ నాయకులు ఈసికి ఫిర్యాదు చేయడం వల్లే రైతుబంధు ఆగిందని, తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని కాంగ్రెస్ మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం రాత్రి జమ్మికుంట పట్టణంలోని గాంధీచౌక్‌లో కాంగ్రెస్ అభ్యర్థి ఒడితల ప్రణవ్‌బాబు నిర్వహించిన కార్నర్ మీటింగ్ ప్రచార సభకు శ్రీధర్‌బాబు ముఖ్యఅతిథిగా హజరై మాట్లాడుతూ జమ్మికుంట నుండి పెద్ద వ్యాపారం కేంద్రమన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చింది.. సొనియాగాంధీ అన్నారు. ఇచ్చిన మాట హామీ నిలబెట్టుకున్నామని శ్రీధర్‌బాబు తెలిపారు. ఒకసారి అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. మ్యానిఫెస్టోలో మహిళలకు పెద్దపీట వేసామని ఆయన తెలిపారు. తెలంగాణ సంపద.. తెలంగాణ ప్రజలకే చెందాలని, ఆరు గ్యారెంటీల సంక్షేమ పథకాలు ప్రకటించామని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. అటు కేంద్రంలో బిజెపి, ఇటు రాష్ట్రంలో బిఆర్ఎస్ రెండు పార్టీలు నిత్యవసర వస్తువుల ధరలు పెంచాయని, గతంలో రేషన్ షాపులో 9రకాల నిత్యవసరాల సరుకులను అందజేసామని శ్రీధర్‌బాబు గుర్తు చేసారు. గతంలో మాధిరిగా ఇప్పుడు ప్రజా పంపిణీ వ్యవస్థ లేదన్నారు. ధరలను అదుపు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. గత 10సంవత్సరాలుగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ నాయకులు గ్యాస్ ధరను ఎందుకు తగ్గించలేదో శ్రీధర్‌బాబు ప్రశ్నించారు. ఆనాడు ఇందిరమ్మ ఇండ్లను అగ్గిపెట్టతో పోల్చిన ముఖ్యమంత్రి కేసిఆర్, ఈనాడు డబుల్ బెడ్‌రూం ఇండ్లు అటు రాష్ట్రంలో, ఇటు హుజురాబాద్‌లో ఎంతమందికి ఇచ్చావో.. శ్రీధర్‌బాబు తీవ్రంగా ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే.. ఇండ్లు కట్టుకోవడానికి 5లక్షల రూపాయలు ఇస్తుందని శ్రీధర్‌బాబు భరోసా ఇచ్చారు. కేజి టు పిజి విద్య ఎందుకు అందించడంలేదని, రాష్ట్రంలో పిల్లల భవిష్యత్తుతో బిఆర్ఎస్ ప్రభుత్వం అడుకుంటుందని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. గ్రూప్స్ నోటిఫికేషన్స్ ఇచ్చుడు... వాటిని రద్దు చేసుడు.. పేపర్ లీకేజీలతో వారి జీవితాలను రోడ్డున పడేసారని శ్రీధర్‌బాబు అన్నారు. హుజురాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విద్యవంతుడు ఒడితల ప్రణవ్‌బాబుకు ఓటు వేస్తే ఈటల రాజేందర్ కంటే మెరుగైన అభివృద్ధి చేసి చూపిస్తాడని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతున్నదని, హుజురాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఉంటే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. ఒడితల ప్రణవ్‌బాబు గొప్ప వ్యక్తిత్వం గల వ్యక్తి అని, ఎవరిని ఇబ్బందులకు గురిచేయడని, ఆయనకు ప్రజల బాగోగులు మాత్రమే తెలుసునని ఆయన అన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి కౌశిక్‌రెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఉందని, మరి ఎందుకు అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారు. ప్రణవ్‌బాబును భారీ మెజార్టీతో గెలిపించి, అసెంబ్లీకి పంపాలని శ్రీధర్‌బాబు విజ్ఞప్తి చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే.. హుజురాబాద్‌ను పివిజిల్లాగా ఏర్పాటు చేయడానికి మ్యానిఫెస్టోలో పెట్టానని శ్రీధర్‌బాబు నియోజకవర్గ ప్రజలకు భరోసా ఇచ్చారు. హుజురాబాద్ అభివృద్ధి తాను తీసుకుంటానని ప్రజలకు శ్రీధర్‌బాబు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పత్తి కృష్ణారెడ్డి, దొంత రమేష్, తుమ్మేటి సమ్మిరెడ్డి, ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, కసుబోజుల వెంకన్న, గూడెపు సారంగపాణి, మొలుగూరి సదయ్య, పుల్లూరి సదానందం, మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్, సాయిని రవి, ఎగ్గని శ్రీనివాస్‌లతో పాటు వేలాది మంది హజరైయ్యారు.

## కరీంనగర్ వార్త

## కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు అమలు చేయడం పక్కా

**- డాక్టర్ కవ్వంపల్లిని భారీ మెజార్టీతో గెలిపించాలి-మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య**





**మానకొండూర్, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయడం పక్కా అని వరంగల్ మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య అన్నారు. మంగళవారం మానకొండూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ చౌరస్తా నుండి తూర్పు దర్వాజ వరకు భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటేసి తెలంగాణ ప్రకటించిన సోనియాగాంధీ రుణాన్ని తీర్చుకోవాలి అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో నియోజవర్గం ఎలాంటి అభివృద్ధి చెందలేదని ఆరోపించారు. మానకొండూర్ మానకొండూర్ బిడ్డ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు ప్రజలు ఒక్కసారి అవకాశం ఇచ్చి అసెంబ్లీకి పంపిచాలని కోరారు. 20ఏళ్లుగా నియోజకవర్గ ప్రజలకు ప్రజాసేవతో పాటు వైద్యసేవలు అందిస్తున్నారని తెలిపారు. డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు అండగా ఉందన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యేగా రెండుసార్తు ఓటమి చెందిన ప్రజలకు సేవలు అందిస్తున్నాని తెలిపారు. ఈ ఎన్నికల్లో ఒక్కసారి ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మానకొండూర్ నుండి వేగురుపల్లి వరకు రెండులైన్ల రోడ్డు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిపై ప్రజలకు వివరించారు. నియోజకవర్గ ప్రజలు ఎన్నికల్లో ఓటు వేసే ముందు ఆలోచించి వేయాలని కోరారు. ముందుగా డాక్టర్ సత్యనారాయణకు మహిళలు కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముద్దసాని సులోచనశ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రవీంద్రచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళపల్లి సంపత్‌గౌడ్, గసిగంటి సంపత్, ఇర్ఫాన్, శంకర్, రమేష్, రేమిటి శ్రీనివాస్‌రెడ్డి, గోపు శ్రీనివాస్‌రెడ్డి, దేవేంద్ర, కొండ్ర సురేష్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చిన్న నాటి మిత్రుల ఆర్థిక సాయం

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన ఎనగంధుల అశోక్ (45) అనే వ్యక్తి అనారోగ్యంతో బాధ పడుతూ గత వారం రోజుల కిందట మరణించిన విషయం తెలిసిందే. వీరి కుటుంబానికి మృతుడి చిన్న నాటి స్నేహితులు ప్రగాడ సానుభూతిని సంతాపాన్ని తెలిపి నివాళ్ళు అర్పించారు. అనంతరం స్నేహితుల ఔదార్యంతో కుటుంబానికి పది మంది మిత్రులు కలిసి పదివేల రూపాయల ఆర్థిక సాయాన్ని మంగళవారం రోజున అందజేశారు. అందజేసిన వారిలో శ్రీమూర్తి రమేష్, ఆకుల రాజు, కక్కెర్ల మల్లిఖార్జున్, తాళ్ళపెల్లి సంపత్, కక్కెర్ల సంజీవ్, బుర్ర సంపత్, ఎనగంధుల లక్ష్మన్, కంది శ్రీనివాస్, బొల్లబత్తిని వెంకటేశంపాల్గొన్నారు. వీరితో బాటు శ్రీవేంకటేశ్వర టాటా ఏసీ యూనియన్ సంఘం సుందరగిరి వారి ఆధ్వర్యంలో కూడా 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఇందులో మారుపాక శ్రీనివాస్, అన్నబోయిన సతీష్, మొలుగూరి రమేష్, గందె కుమార్, గంగు కుమార్, పెసరు అంజి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్‌బాబు గెలుపుకోసం.. కాంగ్రెస్ నేతల ఇంటింటా ప్రచారం..

## 10రోజుల్లో.. 6వేల మంది ఓటర్లను కలిసి ఇంటింటా ప్రచారం

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



హుజురాబాద్ నియోజకవర్గంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయితీ, కొత్తగా ఏర్పడిన ఇందిరానగర్-శాలపల్లి గ్రామపంచాయితీలలో గత 10రోజులుగా చెల్పూర్ మాజీ సర్పంచ్ పొలంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఇందిరానగర్ ఉప సర్పంచ్ మ్యాడద విద్యాసాగర్‌రెడ్డిల ఆధ్వర్యంలో పలువురు వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒడితల ప్రణవ్‌బాబును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం చేస్తున్నారు. చివరి రోజు మంగళవారం సుడిగాలిలా ఇంటింటా తిరిగారు. మాజీ సర్పంచ్ సీనియర్ కాం గ్రెస్ నేత, ఉప సర్పంచ్ విద్యాసాగర్‌రెడ్డిలు మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా ఒకే వ్యక్తికి ఓట్లు వేస్తూ వస్తున్నామని ఈసారి మార్పు కోరుకుంటున్నామని ప్రజల ఆలోచన విధానాలకు అనుగుణంగానే చెల్పూర్, ఇందిరానగర్ గ్రామ పంచాయితీల పరిధిలో మెజార్టీ ఓట్లు రావడానికి అన్ని వర్గాల ప్రజలు సహకరిస్తున్నారన్నారు. చెల్పూర్ గ్రామంలో అనేక చిరకాల సమస్యలు పాతుకు పోయి ఉన్నాయని, కొత్తగా ఏర్పడిన ఇందిరానగర్-శాలపల్లి గ్రామపంచాయితీలలో ఇంక మౌళిక సదుపాయాల కల్పన అవసరం ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే, హుజురాబాద్‌లో కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్యేగా ఉంటేనే మా గ్రామాలు అభివృద్ధి చెందుతాయని వారు అన్నారు. గడప గడపకు తిరుగుతున్నామని, ప్రజలు కాంగ్రెస్ పార్టీనే కోరుకుంటున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు మార్పు కోరుకుంటున్న ఈ తరుణంలో హుజురాబాద్‌లో కాంగ్రెస్ విజయం సాధించడం కాయమన్నారు. ఇప్పటి వరకు రెండు గ్రామపంచాయితీలలో 5వేల పైచిలుకు ఓటర్లను ప్రత్యేక్షంగా కలవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సిరిమల్లె రాజు, జావిద్, రంజీత్‌లతో పాటు అనేక మంది కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

## బిఆర్ఎస్ గెలుపు ధీమాతో నేతల ప్రచారం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని దేశాయిపల్లి, ఎలబాక, లస్మక్కపల్లి, బొంతుపల్లి, ఘన్ముకుల తో పాటు తదితర గ్రామాల్లో మంగళవారం బిఆర్ఎస్ గెలుపు ధీమాతో బిఆర్ఎస్ నేతలు ఇంటింటా ప్రచారం నిర్వహజంచారు. ఈ సందర్భంగా ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్పిటిసి వనమాల సాధవారెడ్డి లు మాట్లాడుతూ కేసీఆర్ తన పదవి కాలంలో రుణమాఫీ, 24 గంటల ఉచిత విద్యుత్, రైతులకు రైతు బంధు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్‌ల లాంటి పథకాలను అమలు చేసి ఆదర్శంగా నిలిచింది అని కొనియాడారు. రేపు తిరిగి మా పార్టీ అధికారంలోకి వస్తే 400 లకు గ్యాస్‌సిలిండర్, కౌలు రైతులకు, రైతులకు పెట్టుబడి సహాయం 16 వేలు, ఆసరా పెన్షన్ లు పెంపు, మహిళలకు ప్రతినెల మూడు వేలతో పాటు మరిన్ని పథకాలను ప్రవేశపెట్టబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కాంతా రెడ్డి, సునీతా మల్లారెడ్డి, లక్ష్మి మహేందర్ రెడ్డి, జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు సంజీవ రెడ్డి, ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్, ఉప సర్పంచులు ఊట్ల దేవయ్య, నల్ల తిరుపతి రెడ్డితో పాటు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నకిలీ ఓటరు గుర్తింపు కార్డులపై విచారణ

పోచమ్మ మైదాన్, నవంబర్ 28, ప్రభాతవార్త

సామాజిక మాధ్యమాల్లో వచ్చిన డూప్లికేట్ ఓటరు గుర్తింపు కార్డులపై విచారణ చేపట్టినట్టు మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వరగల్ (తూర్పు) రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డూప్లికేట్ ఓటరు కార్డుల పేరుతో వచ్చిన కథనం నేపథ్యంలో బిఎల్ఓను భౌతికంగా విచారణ చేపట్టడం జరిగిందని, సూచించిన ఇంటి నంబర్‌లో ఒక వ్యక్తి మాత్రమే నివసిస్తున్నారని తెలియజేయడం జరిగింది, కానీ దరఖాస్తుదారుడు సాంబయ్య ఆడెపు, శాంబయ్య ఆడెపు, అలాగే సమబయ్య ఆడెపు వంటి భిన్న రకాల పేర్లతో కూడిన ఓటర్ గుర్తింపు కార్డులలో మూడు మార్పుల కోసం వేర్వేరు ఫోటోగ్రాఫ్‌లు, వయస్సు, మార్పులతో దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, కానీ బిఎల్ఓ, ఓటర్ స్లిప్‌లు (విఐఎస్) పంపిణీ సమయంలో వ్యక్తికి ఒక స్లిప్ మాత్రమే ఇచ్చారని, మిగిలిన రెండు స్లిప్‌లను గుర్తించి డబుల్ (రెండు)గా ఉంచారని, ఆ స్లిప్‌లను అతనికి పంపిణీ చేయలేదని, హౌస్‌హోల్డ్ సర్వే సమయంలో బిఎల్ఓ ఒకేలా ఉన్న వాటిని గుర్తించారని, ఐతే ఈ క్రమంలో ప్రాసెసింగ్‌లో ఓటర్ గుర్తింపు అప్లికేషన్ ఐన ఈ ఆర్ఎం సాఫ్ట్‌వేర్, ఈ నకిలీ సమస్యను గుర్తించలేకపోయిందని, అందువల్ల కేవలం ఓటరు గుర్తింపు కార్డు మాత్రమే ఉందని, బిఎల్ఓ ద్వారా ఒక విఐఎస్ స్లిప్ మాత్రమే పంపిణీ చేయబడిందని, దరఖాస్తుదారునికి తెలియజేయబడింది.

## మడిపల్లిలో ప్రణవ్‌కు మద్దతుగా భారీ ర్యాలీ..

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ బాబుకు మద్దతుగా భారీ ర్యాలీ నిర్వహిం చారు. ప్రణవ్ బాబు చేతి గుర్తుకు ఓటు వేయాలని నినాదాలు చేశారు. అదే విధంగా ఇంటింటికి తిరుగుతూ హస్తం గుర్తుకు ఓటు వేసి ప్రణవ్ బాబును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం కాం గ్రెస్ నాయకులు పొనగంటి మల్లయ్య సమక్షంలో పలువురు పలు పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ నాయకులు పొనగంటి మల్లయ్య కాంగ్రెస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉప్పుల సాంబశివ రెడ్డి, నేరెళ్ళ సదానందం, ఎగ్గేటి సదానందం, మ్యాకమల్ల అశోక్, ఒగ్గు కుమారస్వామి, అప్పాల రవీందర్, బండి కుమారస్వామి, ఎగ్గేటి అయిలయ్య, నాగపురి శ్రీనివాస్, కాంగ్రెస్‌నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

### - జమ్మికుంట ఎక్సైజ్ సిఐ అక్బర్ హుస్సేన్

జమ్మికుంట, ప్రభాత వార్త:

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా జమ్మికుంట పట్టణం, మండలంలో ఉన్న 16 మద్యం షాపులు మూడు బార్ అండ్ రెస్టారెంట్ లను 48 గంటల పాటు మూసివేయాలని ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మండలంలోని, పట్టణంలోని మద్యం దుకాణాలను బార్ అండ్ రెస్టారెంట్లను మంగళవారం సాయంత్రం ఐదు గంటల నుండి గురువారం సాయంత్రం ఐదు గంటల వరకు మూసివేయాలని షాప్ నిర్వాహకులకు సూచించి దుకాణాలను సీజ్ చేసినట్లు జమ్మికుంట ఎక్సైజ్ సిఐ మహమ్మద్ అక్బర్ హుస్సేన్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించి ఎవరైనా మద్యాన్ని సరఫరా చేసిన, అమ్మిన కొన్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ రమాదేవి, మహిళా కానిస్టేబుళ్ళు తదితరులు పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డిని గెలిపించాలని ఆర్యవైశ్యులతో ఇంటింటికి ప్రచారం చేసిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 21వ వార్డులో మంగళవారం జమ్మికుంట చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డికి మద్ధతుగా పట్టణ ఆర్యవైశ్యులతో కలిసి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఇంటింటి ప్రచారంలో ప్రభుత్వ పథకాల గురించి తెలుపుతూ ఈనెల 30న జరిగే సాధారణ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు కారు గుర్తు పై వేసి పాడి కౌశిక్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అదే విధంగా 6వ వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డికి మద్ధతుగా వార్డు ప్రజలు కారు గుర్తుకు ఓటు వేయాలని, హౌసింగ్ బోర్డ్ కాలనీకి వరద కాలువకు శాశ్వత పరిష్కారం చేస్తారని ప్రమాణం చేసిన కౌశిక్ రెడ్డి అన్నకు మద్ధతుగా ఇంటింటి ప్రచారంలో పాల్గొని సిఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు తెలియజేస్తూ మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుకు వేసి ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి కేసీఆర్ కి కానుక ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు మార్గ స్వరాజ్ గౌడ్, ఆవుల తిరుపతి, మహిళా సంఘం నాయకురాలు శివరాత్రి కవిత సరోజనమ్మ, నీలా పూసల రజిత, అయిత మహేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

టేకుమట్ల నవంబర్ 28, ప్రభాతవార్త

టేకుమట్ల మండలంలోని బూర్నపల్లి గ్రామానికి చెందిన మంజాల రాములు (55), అనే వ్యక్తి అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మూడు ఎకరాల వ్యవసాయ భూమి కలది అందులో ఎకరా 30 గుంటలు వరి పొలం, ఎకరా 10 గుంటల పత్తి చేను వేశారు. ఈ సంవత్సరం అకాల వర్షాల వలన వాగులు ఉప్పొంగి వారి పంట నీటి మట్టం కాగా పత్తి పంట సరిగా దిగుమతి కాకపోవడంతో అప్పుల బాధతో మనస్థాపానికి గురై ఈ నెల 27న మధ్యాహ్నాం ఎవరు లేని సమయంలో ఇంట్లో గడ్డి మందు తాగగా కుటుంబ సభ్యులు గమనించి వైద్యం కొరకు చిట్యాల ప్రభుత్వ వైద్యశాల తీసుకువెళ్లారు, మెరుగైన వైద్యం కోసం హనుమకొండ ప్రైవేటు అసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మరణించినట్లు కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపారు.

# బిఆర్ఎస్‌కు ఎదురు లేదు... కెసిఆర్‌కు తిరుగు లేదు

- కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలు, రైతు బంధుకట్
- సంక్షేమంలో తెలంగాణ నవంబర్ వన్
- ఆశీర్వదించి మరోసారి గెలిపిస్తే...

పెద్దపల్లి జిల్లాను మరింత అభివృద్ధి చేస్తా

- బిఆర్ఎస్ అబ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి

పెద్దపల్లి, ప్రభాతవార్త.





ఎన్నికల ప్రచారం చివరి రోజు కావడంతో పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పెద్ద ఎత్తున కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించి, అనంతరం స్థానిక జెండా చౌరస్తా కూడలిలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ బిఆర్ఎస్‌కు ఎదురు లేదు... కెసిఆర్‌కు తిరుగులేదని, పొరపాటున ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కరెంట్ కష్టాలు, రైతు బంధు ఆగిపోతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. రైతుల నోటికాడికి వచ్చిన రైతు బంధు నిధులను కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి ఆపివేయించిందని అన్నారు. ప్రతిపక్షంలో ఉంటేనే ఇలా చేస్తే అధికారం ఇస్తే ఇంకేం చేస్తారో ప్రజలు గమనించాలని అన్నారు. బిఆర్ఎస్‌కు ఓటు వేస్తే రైతు బంధు 16వేలకు పెంచుతామని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్షాలకు మూడోసారి భంగ పాటేనని, అధికారంలో ఉన్న ప్పుడు ఏం చేశారని ప్రజలు మ రో సారి నమ్మిఓట్లు ఎలా వేస్తారని అన్నారు. మూడోసారి ముఖ్యమంత్రిగా కెసిఆర్ ప్రమాణ స్వీకారం చేయడం ఖాయ మని, పెద్దపల్లిలో సైతం గులాబీ జెండా ఎగురు తుందని అన్నారు. వారంటీ లేని పార్టీ ఆరు గ్యారెంటీలు ఇచ్చిన, 60 గ్యారెంటీలు ఇచ్చినా ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితి లేదని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో ఉందని, ప్రపంచంలో ఎక్కడ కూడా కెసిఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలు లేవని అన్నారు. రైతు బంధు, రైతు బీమా, కంటి వెలుగు, అమ్మఒడి, కల్యాణ లక్ష్మి, షాది ముబారక్, దళిత బంధు, బిసి బంధు, మైనారిటీ బంధు, కెసిఆర్ కిట్టు, జిల్లాకు ఓ మెడికల్ కాలేజీ ఒక్కటి కూడా కాంగ్రెస్, బిజెపి పాలిత రాష్ట్రాల్లో లేవని అన్నారు. నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని, రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి అసెంబ్లీకి పంపాలని అభ్యర్థించారు. రోడ్ షోలో నియోజక వర్గ ఇన్‌ఛార్జి, పౌరసరఫరాల చైర్మన్ రవీందర్ సింగ్, జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రఘువీర్‌సింగ్, మున్సిపల్ చైర్మన్ మమతా రెడ్డి, జడ్పిటిసి తిరుపతి రెడ్డి, ఎంపిపి బండారి స్రవంతి, కౌన్సెలర్ బెక్కం అంజమ్మ, ప్రశాంత్, నాయకులు జడల సురేందర్, మార్కు లక్ష్మణ్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు సంపూర్ణ మద్ధతు ప్రకటించిన గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం సంపూర్ణ మద్ధతు ప్రకటించింది. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంల సంఘం జిల్లా అధ్యక్షుడు వేల్పుల నాగరాజు యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్య దర్శి మారం తిరుపతి యాదవ్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో గొర్రెల కాపరుల, గొర్రెల పెంపకందారు సంక్షేమం కోసం ఏర్పడిన సంఘమే గొర్రెల కాపరుల సంక్షేమ సంఘమని అన్నారు. ఈ సంఘం యొక్క బాగోగులు, అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో స్వతంత్ర వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు యాదవులను, కురుమలను గుర్తించి, గౌరవించిన పార్టీ ఏదైనా ఉంది అంటే అది బిఆర్ఎస్ అని చెప్పక తప్పదని, కాబటి తెలంగాణలో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, బిఎస్‌పి పార్టీల యాదవ, కురుమ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వారిని గెలపించుకోవాలని విజ్ఞప్తి చేస్తూ ఈ నాలుగు పార్టీలలో పోటీలలో లేని స్థానాలలో బిఆర్ఎస్ పార్టీకి సంపూర్ణ మద్ధతును ప్రకటిస్తూ సంఘం రాష్ట్ర కమిటీగా తెలియజెస్తుందని, మద్ధతు ఇస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో జికెఎస్ఎస్ పెద్దపల్లి మండల అధ్యక్షుడు దాడి చంద్రమౌళి, జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిని లక్ష్మణ్ తదితరులున్నారు.

## బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే

చందుర్తి, ప్రభాతవార్త.



బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతి రావు పూలే అని చందుర్తి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ అన్నారు. సామాజిక కార్యకర్త, కుల వ్యతిరేక సంఘ సంస్కర్త జ్యోతి రావు పూలే 133వ వర్ధంతిని చందుర్తి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ స్వతంత్ర భారతాన గాంధీజీ మహాత్మ అయితే స్వతంత్ర భారతానికి వందేళ్ల ముందే బడుగు, బలహీన వర్గాలచే మహాత్ముడిగా జన నీరాజనాలు అందుకున్న సామాజిక కార్యకర్త, మేధావి, కుల వ్యతిరేక సామాజిక సంస్కర్త జ్యోతి బాపూలే అని అన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు అని అన్నారు. సమ సమాజ స్థాపనకై శ్రమించిన జ్యోతి బా పూలే 1890 నవంబర్ 28న మరణించాడని, సమాజంలోని పీడనకు గురైన అన్ని రకాల ప్రజల చైతన్యానికి ప్రతీకగా, ఆదర్శంగా పూలే నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముఖేష్, చంద్రకళ, మమత, స్వప్న, విద్యార్థులు పాల్గొన్నారు.

## విశ్వశాంతి స్కూల్‌లో మాక్ ఎలక్షన్స్

రాయికల్, ప్రభాతవార్త

పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో మాక్ ఎలక్షన్స్ నిర్వహించారు. ఈ ఎన్నికల్లో 5వ నుండి 10వ తరగతి విద్యార్థులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ మచ్చ గంగాధర్, లలితలు ఎన్నికల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ ఉపాధ్యాయులు మహేష్, రంజిత్, హరీష్, శ్రీకాంత్ గంగా రెడ్డి, నేహా, రస్మిత పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త



## బిఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డికి ట్రస్మా పూర్తి మద్ధతు

- రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్ రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి అసెంబ్లీ బరిలో బిఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన దాసరి మనోహర్ రెడ్డికి మద్ధతు ఇస్తున్నట్లు ట్రస్మా అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు, జిల్లా అధ్యక్షుడు అబ్బు కేశవ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పచ్చునూరి సురేందర్ ప్రకటించారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ట్రస్మా సంఘం తీర్మాణం మేరకు ఆయా విద్యా సంస్థల్లో పని చేసే, చేసిన టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, ప్రస్తుత, పూర్వ విద్యార్థులు పెద్దపల్లి నియోజక వర్గంలో దాసరి మనోహర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. గ్రామాలు, పట్టణాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని కోరారు. ట్రస్మా సభ్యులు పార్టీలకు అతీతంగా సంఘం తీర్మాణానికి కట్టుబడి ఉండాలని అన్నారు. దాసరి మనోహర్ రెడ్డి గెలిచేలా ట్రస్మా సభ్యులు పని చేయాలని పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్‌ను చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని 15వ డివిజన్‌లో కాంగ్రెస్ అధ్యక్షులు సారయ్య నాయక్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం మంగళవారం నిర్వహించారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్ ముఖ్య అతిథిగా హాజరై ఆరు గ్యారెంటీలపై ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని అన్నారు. రామగుండంలో కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్‌ను చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు దేవనపల్లి చక్రఫణి, మోతుకు అవినాష్, స్వర్ణలత, కళావతి, రజియా బేగం, స్వరూప, సునీత తదితరులున్నారు.

## ఎన్నికల నియమావళిని పాటించాలి

చందుర్తి, ప్రభాతవార్త.

ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని చందుర్తి ఎస్ఐ సిరిసిల్ల అశోక్ అన్నారు. ఎన్నికల ప్రచారం మంగళవారం సాయంత్రం 5గంటలతో ముగిసినందున గ్రామాల్లో ఎలాంటి మైక్, డిజె శబ్దాలు పెట్టవద్దని అన్నారు. ఎన్నికలు ముగిసేంత వరకు 144 సెక్షన్ అమలులో ఉన్నందున సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు. బయటి వ్యక్తులు ఎవరూ గ్రామంలో ఉండవద్దని, సామూహిక భోజనాలు, విందులు, మందు పార్టీలు చేయరాదని అన్నారు. సోషల్ మీడియా వాట్సప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో కూడా ఎలక్షన్ ప్రచారం చేయరాదని అన్నారు. అలాగే స్టేటస్, రీల్స్ పెట్టరాదని, షేర్ చేయకూడదని, ఎవరైనా నిబంధనలు అతిక్రమించినచో వారిపైన కఠిన చర్యలు తీసుకోబడుతాయని అన్నారు.

# విద్యార్థులకు ఓటుపై అవగాహన తప్పనిసరి

**- ట్రస్మా కోశాధికారి కునమల్ల దేవానంద్**

చొప్పదండి ప్రభాతవార్త:

నేటి విద్యార్థులకు ఓటుపై అవగాహన తప్పనిసరి కలిగి ఉండాలని ట్రస్మా కోశాధికారి ఎక్స్‌లెంట్ పాఠశాల కరస్పాండెంట్ కునమల్ల దేవానంద్ అన్నారు. ఈ మేరకు పాఠశాలలో మాక్‌పోలింగ్ నిర్వహించి విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువ దాని ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ఓటు ఒక వజ్రాయుదం లాంటిదని ఓటును వినియోగించుకుని అభివృద్ధి చేసేవారిని ఎన్నుకుంటే దేశం అభివృద్ధి చెందుతుందని విద్యార్థులకు సూచించారు. నోటుకు ఓటును అమ్ముకోవద్దని విద్యార్థులైన మీరు ఇంట్లోనే తల్లిదండ్రులను చైతన్యపర్చాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల కెప్టెన్, వైస్‌కెప్టెన్‌లకు ఎన్నిక నిర్వహించగా పదవ తరగతికి చెందిన పి. అక్షిత్ కెప్టెన్‌గా, వైస్ కెప్టెన్‌గా పదవ తరగతి విద్యార్థులు బి. శ్రీజ, పి. శృతి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పోలింగ్ అధికారులు అనుసరించాల్సిన విధి విధానాలపై విద్యార్థులకు పూర్థి స్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



## మంత్రి కొప్పుల సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన యాదవ సంఘ నాయకులు

వెల్గటూర్, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్‌రావుపేట గ్రామానికి చెందిన పలువురు యాదవ సంఘ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోనుగోటి విజయ రంగారావు ఆధ్వ ర్యంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో మంగళ వారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి కొప్పుల ఈశ్వర్ గులాబి కండువాలు కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరుతున్నా రన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను గెలిపించేందుకు శాయశక్తుల కృషి చేయాలని పిలుపు నిచ్చారు. పార్టీలో చేరిన వారిలో కికాల లక్ష్మణ్, కికాల వెంకటేష్, కికాల లచ్చయ్య, కికాల చంద్రయ్య, ముచర్ల వెంకటేష్, ముచర్ల భూమ య్య, ముచర్ల రాజకుమార్, ముచర్ల కొమురయ్య, బండారి మల్లేష్, రాజయ్య చేరారు. ఈ కార్యక్రమంలో మండల బిసి సెల్ అధ్యక్షుడు కుమ్మరి వెంకటేష్, ఆలయ కమిటీ చైర్మన్ నైనాల అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేశా..మరో అవకాశం ఇవ్వండి

**ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్**

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

జగిత్యాల నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని మరోసారి అవకాశం ఇస్తే ఇంకా అభివృద్ధి చేస్తానని మరోసారి అవకాశం ఇస్తే ఇంకా అభివృద్ధి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణ 17వ వార్డు జాంబాగ్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో పట్టణ గ్రామాల్లో రోడ్లు డ్రైనేజిల నిర్మాణంతో పాటు ప్రతి గ్రామంలో అర్హులైన వారికి సిఎంఆర్ఎఫ్ చెక్కులు కళ్యాణలక్ష్మి, షాదిము బారక్‌తో పాటు ఫించన్లు అందజేస్తు న్నామని రైతాంగానికి 24 గంటల విద్యుత్‌తో పాటు తాగునీరుకు కొదవ లేకుండా అందజేస్తున్నామన్నారు. ఎన్నికల్లో రెండోసారి నన్ను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. వెంట కౌన్సిలర్ పద్మ సింగారావు, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌పార్టీ గెలుపు కొరకు వాడవాడ ప్రచారం



ఎండపల్లి, ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం ధర్మపురి నియోజక వర్గం కొత్తపేట గ్రామంలో గ్రామ అధ్య క్షుడు శ్రావణ్‌కుమార్ ఆధ్వ ర్యంలో వాడ వాడ ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గెలుపు కొరకు నాయకులు రావు సుగ్రీవరావు, గ్రామ ఉపాధ్యా క్షుడు కోడి రాజు, బిసి సెల్ ధర్మపురి నియోజకవర్గం పోలోజు శ్రీనివాస్, రామాలయం ప్రెసిడెంట్ న్యాతరి మల్లేశం, కార్యకర్తలు జిరెడ్డి అరుణ్‌కుమార్, జిరెడ్డి చంద్రా రెడ్డి, జిరెడ్డి మనోహర్‌రెడ్డి, దాసరి భూమయ్య, తిగుళ్ల హరీష్‌రెడ్డి, చిరుతల రామాయణం, కళాకారుల ప్రచారంలో పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వాద సభకు హజరైన బిఆర్ఎస్ అధినేత సిఎం కేసిఆర్

పోచమ్మ మైదాన్, నవంబర్ 28, ప్రభాతవార్త

శాసన సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం చివరి రోజు కావడంతో వరంగల్ తూర్పు, పశ్చిమ బిఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద భారీ బహిరంగ సభ వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని కాకతీయ మెడికల్ కళాశాల మైదానంలో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసిఆర్ మాట్లాడుతూ తెలంగాణ వైభవం వెయ్యేండ్ల చరిత్ర కలిగిన ఓరుగల్లు వీర భూమికి శిరస్సు వంచి నమస్కారం చేస్తూ ఓరుగల్లు శ్రీభద్రకాళీ మాత ఆశీర్వాదంతో తెలంగాణ సాధించుకున్నాం. గౌరవప్రదంగా తెలంగాణ రాష్ట్ర రాజముద్రలో కాకతీయ కళాతోరణం, చెరువుల పూటిక మిషన్ కాకతీయ నామకరణం చేసుకున్నామన్నారు.

# చొప్పదండి వార్త

## బతికపల్లిలో పోలీసుల కవాతు

పెగడపల్లి - ప్రభాతవార్త :



సాధరణ ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి ప్లాగ్ మార్చ్ మల్యాల సిఐ బిల్లా కోటేశ్వర్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్టానికి వచ్చిన కేంద్ర సాయుధ బలగాలతో మండంలోని బతికపల్లి గ్రామంలో ప్లాగ్ మార్చ్ నిర్వహించారు. సిఐ కోటేశ్వర్ మాట్లాడుతూ ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు. ప్రశాంత వాతవరణంలో ఎన్నికలు జరిగేలా పోలీసు శాఖ కృషి చేస్తుందని, ఇందుకు ప్రజలు సహకరించాలని కోరారు. మండలంలోని సమస్యాత్మక ప్రాంతాలలో అంవాఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ముందస్తుగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎన్నికల కోడ్ దృశ్య ప్రజలు నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెగడపల్లి ఎస్ఐ సతీష్, బిఎస్ఎఫ్ కమాండెంట్ పవిత్ర కూమార్ భూమేష్, 40 మంది బిఎస్ఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట గ్రామంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ర్యాలీ

ఎండపల్లి, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం ధర్మపురి నియోజకవర్గంలో కొత్తపేట గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు కొత్తపేట గ్రామంలో మామిడిపెల్లి రాజయ్య ఆధ్వర్యంలో భారీ ఎత్తున ర్యాలీ జరిగింది. దాదాపు 800 మందితోని వాడవాడ ఊరు జులూస్ తీసినారు. మంత్రి కొప్పుల ఈశ్వర్ చేసిన అభివృద్ధి పనులను చూసి ఓటు వేయాలని, ర్యాలీ పాల్గొన్న నాయకులు, సీనియర్ నాయకుడు రామడుగు రాజేష్, జిరెడ్డి మహేంధర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి కోడి గంగయ్య, బూరగడ్డ లచ్చయ్య, కుషినపల్లి చంద్రయ్య, మాజీ సర్పంచ్ గోపాల్ లచ్చయ్య, బోయినపల్లి అశోక్‌రావు, ర్యాలీలో భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావుపూలే వర్థంతి వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని పచ్చునూర్ గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ చౌరస్తాలో మంగళవారం జ్యోతిరా వుపూలే వర్ధంతి వేడుకలను ఆరెపల్లి క్రాంతికుమార్ ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపఠానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పూసల శంకర్, బండి కొమురయ్య, కసిరెడ్డి నర్సింహారెడ్డి, గోపు శంకర్‌రెడ్డి, ఎడ్ల దయాకర్‌రెడ్డి, నెలవేని రాములు, రామంచ సుమన్ పాల్గొన్నారు.

# ప్రజలు మా వెంటే ఉన్నారు

తిరుమలగిరి 28 ప్రభాతవార్త



తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు మా వెంటే ఉన్నారని చేసిన అభివృద్ధిని చూసి ఓట్లు వేస్తారని తుంగతుర్తి ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. మంగళవారం మున్సిపాల్టీ కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తెలంగాణ చౌరస్తాలో ఆయన మాట్లాడుతూ 2014 ముందు తుంగతుర్తి నియోజకవర్గం కక్షలు, కారుణ్యాలు, కొట్లాటలతో పోలీస్ స్టేషన్ల చుట్టూ జైలు చుట్టూ తిరిగేవారని ప్రజలు ఆశీర్వదించి తనను గెలిపించిన తర్వాత ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవిస్తున్నారని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను తుంగతుర్తి ప్రాంతానికి ఆరు మండలాలకు తీసుకొచ్చామని 95 వేల ఎకరాలకు నీరు అందుతుందని చెప్పారు. పేదింటి ఆడబిడ్డకు కళ్యాణలక్ష్మి పథకం కింద లక్ష నూట 16 రూపాయలు అందిస్తున్నామని, రైతులకు పంట పెట్టుబడి కోసం సంవత్సరానికి 10,000 ఎకరానికి అందిస్తున్నామని, భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఎవరు అందించడం లేదని అన్నారు. నియోజకవర్గంలో 49,393 మందికి పింఛన్లు అందిస్తున్నామని చెప్పారు. కెసిఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అయినట్లయితే విడతల వారీగా భారీగా పింఛన్లు 5 వేల వరకు పెంచుతామని చెప్పారు. మూడోసారి ఆదరించి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ వాళ్లు ఎన్నికలు వచ్చినప్పుడు నియోజకవర్గానికి వస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత, జడ్పిటిసి దూపటి అంజలి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ పాలేపు చంద్రశేఖర్, మున్సిపాల్టీ చైర్‌పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్, మార్కెట్ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి, మాజీ ఎంపిపి కొమ్మినేని సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి






### ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి
### జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారిణి,కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష వివరించారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్,అదనపు కలెక్టర్ బిఎస్ లతతో కలిసి ఏర్పాట్లు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష మాట్లాడుతూ ఈనెల 30న జరుగనున్న ఎన్నికల ఏర్పాట్లపై వివరించారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాలు జగిత్యాల, ధర్మపురి, కోరుట్లలో 78 రూట్లలో మొత్తం 785 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. అంతే కాకుండా జిల్లాలో 234 మంది మైక్రో అబ్జర్వర్లతో పాటుగా నిరంతర పర్యవేక్షణ కోసం 992 సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ప్రత్యేకంగా ఈ ఎన్నికలకు సంబందించి కమ్యూనికేషన్ రూమ్‌తో పాటు మీడియా మానిటరింగ్, వెబ్ కాస్టింగ్ విధానంతో పోలింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టరేట్ నుండి నిరంతరం పర్యవేక్షణ జరుగుతుందని వివరించారు. అలాగే హోం ఓటింగ్ విధానంలో 1141 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని వెల్లడించారు. ఇంకా జిల్లాలో ఎన్నికలకు సంబంధించి జిల్లా యంత్రాంగం జిల్లాకు నియమించిన అబ్జర్వర్ల సూచనలతో అవసరమైన అన్ని చర్యలు తీసుకుందని కలెక్టర్ వివరించారు. అలాగే జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ బుధవారం కూడా కొనసాగుతుందని, అందుకు సంబంధించిన వారు రిటర్నింగ్ అధికారిని సంప్రదించి పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. 36 మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇందుకు సంబంధించి బుధవారం సాయంత్రం కల్లా ఏర్పాట్లు పూర్తి కానున్నాయని ఆమె వెల్లడించారు. కాగా భారత ఎన్నికల కమిషన్ ఈ ఎన్నికలకు సంబంధించి రూపొందించిన సి విజిల్ యాప్‌కు మంచి స్పందన లభించిందని, ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఉపయోగపడుతుందని వివరించారు. సి విజిల్ యాప్‌తో పాటు 1950 టోల్‌ఫ్రీ నెంబర్‌కు కూడా ఎవరైనా ఫోన్ చేయువచ్చునని ఎవరి పేరు కూడా బహిర్గతం కాదని తెలిపారు. ఇదిలా ఉండగా జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ మాట్లాడుతూ జిల్లాలోని పోలింగ్ కేంద్రాల్లో 161 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని, అలాగే 10 కంపెనీల కేంద్ర బలగాలతో కూడిన సివిల్ పోలీస్ సిబ్బంది 3000 మంది ఎన్నికల ప్రశాంత నిర్వహణకు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ వివరించారు. అలాగే ఎన్నికల ప్రశాంత నిర్వహణలో పోలీస్ సిబ్బందితో పాటు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను కూడా నియామకం చేస్తున్నట్లు తెలిపారు. కాగా ఈ ఎన్నికల సమయంలో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్‌పోస్టుల నుండి వాహనాల తనిఖీల ద్వారా ఇతరత్రా తనిఖీల ద్వారా సుమారు రెండు కోట్ల 59 లక్షల రూపాయలు పట్టుకోవడం జరిగిందని వివరించారు. ఇదిలా ఉండగా 30న జరగనున్న పోలింగ్‌కు సంబంధించి మంగళవారం సాయంత్రం ఐదు గంటల నుంచి ఎలాంటి ప్రచార కార్యక్రమాలు చేపట్టకుండా అదేవిధంగా బయట నియోజకవర్గాలకు సంబంధించిన వ్యక్తులు మాత్రమే ఉండేలా తగు చర్యలు తీసుకుంటూ బయటి నుంచి వచ్చిన వారిని పంపిస్తున్నామని అలాంటివారు ఎవరైనా ప్పటికీ వారు తరలి వెళ్లాలని ఎస్పీ ఈ సందర్భంగా కోరారు. ఎన్నికలు ప్రశాంత నిర్వహణకు అన్ని వర్గాల వారు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్‌తో పాటు జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ కోరారు.

# సిఎం కెసిఆర్ కల్పవృక్షం

### అన్ని మతాలను, కులాలకు గౌరవం ఇచ్చేది బిఆర్ఎస్ పార్టీ
### బిఆర్ఎస్‌తోనే తెలంగాణలో విద్యా, వైద్యం, వ్యవసాయం ఎంతో అభివృద్ధి
### కర్ణాటక ప్రభుత్వంలో కన్నా తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువ ఉద్యోగాలు ఇచ్చాం
### ప్రతి ఒక్కరికి నూతనంగా ఫించన్లు అందజేస్తాం
### అభివృద్ధిని చూడలేకనే బిఆర్ఎస్‌పై నిందలు
### జగిత్యాలలో సంజయ్‌కుమార్‌ను రెండోసారి గెలిపించండి
### జగిత్యాల కార్నర్ మీటింగ్‌లో ఎమ్మెల్సీ కవిత

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

సిఎం కెసిఆర్ కల్పవృక్షం వంటి వాడని తెలంగాణ దేశంలోనే నెంబర్‌వన్‌గా అభివృద్ధి చెందిన రాష్ట్రమని నూతన పథకాలతో తెలంగాణ ముందుకు సాగుతుందని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో మంగళవారం బిఆర్ఎస్ అభ్యర్థి వైద్యులు సంజయ్‌కుమార్‌కు మద్దతుగా రోడ్‌షో పాల్గొని పాత బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ ఎంతో పోరాడి సాధించుకున్న తెలంగాణలో 10 సంవత్సరాల్లో విద్య, వైద్యం వ్యవసాయం రోడ్లు తదితర రంగాల్లో ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. రాష్ట్రంలో నూతన ప్రాజెక్టులతో తాగు సాగునీరుకు డోకా లేదని వ్యవసాయ రంగం అధిక పంట దిగుబడులతో రైతాంగం సంతోషంగా ఉన్నారన్నారు. సిఎం కెసిఆర్ కల్పవృక్షం వంటి వాడని కులాలు, మతాలు సంబంధాలు లేకుండా అన్ని వర్గాలను ఒకే దృష్టితో అభివృద్ధి చేసిన ఘనత ఆయనదే అన్నారు. కాంగ్రెస్‌పార్టీ దేశంలో మత ఘర్షణలు చెలరేపుతుందని కులాలు, మతాలు విభజించి ఓట్ల రాజకీయం చేస్తుందని మండిపడ్డారు. కర్ణాటక రాష్ట్రంలో కంటే తెలంగాణలో ఎక్కువ ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని కొందరు పని కట్టుకొని ఉద్యోగాలు ఇవ్వలేదని బదనం చేస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఆరు గ్యారంటీలు ఇస్తామని తెలపడం సాధ్యం కాదని కొందరు బాండి పేపర్లు రాసిచ్చి ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తామని చెప్పడం ఎంత వరకు సమంజసం అన్నారు. పిసిసి అధ్యక్షులు టిక్కెట్లు అమ్ముకొని డబ్బులు పోగు చేసుకున్నాడని కాంగ్రెస్ పార్టీలో ఆరు నెలలకు ముఖ్యమంత్రి మరుతారని పేర్కొన్నారు. నూతనంగా బిడి పించన్‌లతో పాటు ఇతర పించన్లు అందజేస్తామని రాయికల్ మండలంలోని అల్లిపూర్ కొత్త మండలంగా ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. టిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను రెండవ సారి 60 వేలపైన మెజార్టీతో గెలిపించాలని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్సీ రమణ మాట్లాడుతూ తెలంగాణలో ప్రతి ఒక్కరు సంతోషంగా ఉన్నారంటే అది సిఎం కెసిఆర్ పరిపాలన దక్షిణతో నేనని రైతాంగానికి 24 గంటల విద్యుత్తు ఇచ్చే రాష్ట్రం ఒక తెలంగాణనని అంతేకాకుండా నూతన పథకాలతో దేశంలోనే నెంబర్‌వన్ రాష్ట్రంగా తెలంగాణ పేరుగాంచిందన్నారు. రాష్ట్రం ఇంకా అభివృద్ధి చెందాలంటే మూడోసారి సిఎం కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని పేర్కొన్నారు. టిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ మొదటిసారి ఓడిపోయిన ప్రజల మధ్యనే ఉంటే ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని రెండవ సారి ఎమ్మెల్యేగా గెలిచాక నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి చేశానని కరోనాతో రెండు సంవత్సరాలు వృదా అయిన మిగితా సమయంలో అర్హులైన వారికి సంక్షేమ పథకాలు రోడ్లు డ్రైనేజిలు తదితర అనేక అభివృద్ధి పనులు చేశానన్నారు. రెండోసారి గెలిపించాలని నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్మన్ దావ వసంత, మాజీ మంత్రి రాజేశంగౌడ్, టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులున్నారు.





# మోడీకి దేశంపై ధ్యాస .. కాంగ్రెస్‌కు కరెన్సీ కట్టలపై ధ్యాస

**- మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే**

ధర్మపురి,ప్రభాతవార్త :





భారతదేశాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్లాలని భారత ప్రధాని మోడీ నిరంతరం కృషి చేస్తున్నారని, నరేంద్ర మోడీకి నిరంతరం దేశంపై ధ్యాస ఉండగా, కాంగ్రెస్ వారికి కరెన్సీ నోట్లపై ధ్యాస ఉంటుందని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్ నాథ్‌షిండే అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ధర్మపురి నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దతుగా ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం నిర్వహించిన బహిరంగ సభకు ఆయన హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏక్ నాథ్ షిండే మాట్లాడుతూ బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలది కుటుంబ పాలన అని, కుటుంబ పాలన పార్టీలకు చమర గీతం పాడాలని పిలుపునిచ్చారు. నరేంద్రసింగ్ మోడీని ఎదుర్కొవడానికి దేశంలో ప్రతిపక్ష పార్టీలన్ని కూటమిగా ఏర్పడినప్పటికీ మోడీని ఎం చేయ లేకపోయారని ఎద్దేవా చేశారు. దేశాన్ని అభివృద్ధి చేయడంలో మోడీ మొదట స్థానంలో ఉంటే, ప్రతిపక్షాలు అవినీతిలో మొదటిస్థానంలో నిలుస్తున్నారని ఆరోపించారు. దేశ ప్రజల కోసం ప్రధాని ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో హిందువులు అధికంగా ఉన్నారని హిందువులందరూ ఐక్యమత్యంగా ఉంటూ బాజాపా పార్టీకి మద్దతు తెలుపాలని కోరారు. మోసం చేసే పార్టీలకు మద్దతు తెలుపుతారా లేదా దేశానికి ధీమా కల్పిస్తున్న బాజాపా పార్టీకి మద్దతు తెలుపుతారా అనేది ప్రజలే నిర్ణయించుకోవాలని సూచించారు. 9 ఏండ్ల పాలనలో ప్రధాని మోడీ ఒక్క రోజు సైతం సెలవు తీసుకోకుండా దేశ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. మహారాష్ట్రలో డబుల్ ఇంజన్ పాలన నడుస్తుందని అలాగే తెలంగాణలో సైతం డబుల్ ఇంజన్ పాలన నడిస్తే రాష్ట్రం సైతం అభివృద్ధి చెందు తుందని పేర్కొన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ధర్మపురి నియోజకవర్గ బిజెపి అభ్యర్థి ఎస్ కుమార్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాజాపా జాతీయ నాయకులు మురళీధర్‌రావు, బాజాపా అసెంబ్లీ అభ్యర్థి ఎస్ కుమార్, బిజెపి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణరావు, బాజాపా నాయకులు గుజ్జుల రామకృష్ణరెడ్డి, ధర్మపురి నియెజకవర్గానికి చెందిన యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ ఎమ్మెల్యేగా గెలిపించండి

**- ఇచ్చిన 9గ్యారంటీ అభివృద్ధి పనులు చేస్తా**

**- మానకొండూర్ బీజేపీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్**

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ నియోజకవర్గంలోని ఆరు మండలాల ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉన్నానని, ఈ ఎన్నికల్లో ప్రజలు గెలిపిస్తే నియోజకవర్గంలోని 9గ్యారంటీ అభివృద్ధి పనులను చేస్తానని మానకొండూర్ బీజేపీ అభ్యర్థి ఆరేపల్లి మోహన్ తెలిపారు. మంగళవారం మానకొం డూర్ మండల కేంద్రం లోని నియోజ కవర్గ బీజేపీ పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆరేపల్లి మోహన్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో గెలిచాక నియోజక వర్గంలో చేసే గ్యారంటీ పథకాల గురించి వివరించారు. ఆరేపల్లి గెలిచిన ఆరునెలలలోపు గుండ్లపల్లి నుండి గన్నేరువరం వరకు డబుల్ రోడ్డు(బీటీ)నిర్మాణం, నియోజకవర్గ కేంద్రంలో ఆధునిక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అన్ని మండలాలలో ఆసుపత్రుల బలోపేతానికి చర్యలు, సమీకృత డిగ్రీ కళాశాలలు పాలిటెక్నిక్ ఐటీ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ డే అండ్ రెసిడెన్షియల్ నిర్మాణం, మిడ్ మానేరు డ్యాంలో మత్స్యసంపద అభివృద్ధి కోసం చర్యలు, చేపల మార్కెట్ల నిర్మాణం, కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు, వ్యవసాయ ఉత్పత్తుల నిల్వకోసం మోడ్రన్ గోదాముల నిర్మాణం, మండలాల్లో కులవృత్తులను ప్రోత్సహించడానికి అన్ని వర్గాల కులవృత్తుల అభివృద్ధి కోసం చర్యలు నిరుపేదలందరికీ రేషన్‌కార్డులు, ఉచిత హెల్త్ కార్డులు, ఇంటి పట్టాలు, ప్రతి మండలంలో మహిళలకు ప్రత్యేకంగా మరుగుదొడ్ల నిర్మాణం ప్రతి మండలంలోని కళ్యాణ మండపం నిర్మాణం చేపడతానని పత్రిక ముఖంగా ఆరేపల్లి మోహన్ హామీ ఇచ్చారు. తను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేశానని తెలిపారు. నియోజకవర్గ ప్రజలు ఆదరించి ఆశీర్వదించండి. మీలో ఒక్కడిగా ఉండి మీ కష్టసుఖాల్లో పాలుపంచుకొని ఒక సేవకుడిగా పనిచేస్తానని ప్రజలను ఆరేపల్లి కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కన్వీనర్ ముత్యాల జగన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్, గాజుల స్వప్న, నాయకులు అలివెల్లి సమ్మిరెడ్డి, సిరిసిల్ల చంద్రయ్య తదితరులు ఉన్నారు.

# నీళ్లిచ్చిన పెద్దికే మా ఓటు

నల్లబెల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త




రెండు పంటలకు అపరభగీరథునిలా రంగాయ చెరువు ద్వారా గోదారి నీటిని అందించిన నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికే మా ఓటు అంటూ ఓ రైతు దంపతులు తమ ఇంటి ముందు బ్యానర్‌ను ఏర్పాటు చేసుకున్నారు. మండల కేంద్రానికి చెందిన ఉడుత బాబు అనే రైతు దంపతులు మంగళవారం తమ ఇంటి ముందు పెద్దిని బలపరుస్తూ బ్యానర్ ఏర్పాటు చేసుకోవడం పలువురిని ఆశ్చర్యచకితులను చేసింది. ఈ సందర్భంగా రైతు దంపతులు మాట్లాడుతూ అన్నదాతలకు అండగా ఉన్న పెద్ది సబ్సిడీ మోటర్లు ఇన్‌పుట్ సబ్సిడీ ద్వారా నష్టపోయిన పంటకు పరిహారం అందించాలని వీటితో పాటు గోదావరి నీళ్లను సైతం రంగాయచెరువు ద్వారా రెండు పంటలకు సాగునీరందించే విధంగా రైతులకు చేదోడు వాదోడుగా ఉన్నారని వారు పేర్కొన్నారు. రాభోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికే మరోమారు ఓటు వేసి గెలిపించుకుంటామని వారు పేర్కొన్నారు. ఇలాగే మండలంలోని పలు గ్రామాల్లో కొంత మంది రైతులు ఎమ్మెల్యే పెద్ది మద్దతుగా బ్యానర్లు ఏర్పాటు చేసుకున్నారు.




# ఓటు ప్రాముఖ్యత అవగాహన సదస్సు

**- గోదావరిఖనిలో 2కె రన్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం నియోజక వర్గ పరిధిలోని గోదావరిఖనిలో మంగళవారం ఉదయం 8గంటలకు మున్సిపల్ కార్యాలయం నుంచి గాంధీ చౌక్ వరకు 2కె రన్ నిర్వహించారు. నియోజక వర్గ పరిధిలోని ప్రజలకు ఓటుపై అవగాహన కలిగిస్తూ నవంబర్ 30న ప్రతీ ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలియజేస్తూ ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రానా, రామగుండం రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ పాల్గొని పలు డిగ్రీ, పిజి, మెడికల్ కాలేజీ విద్యార్థులతోపాటు 2కె రన్ చేశారు. కార్యక్రమంలో పలు డిగ్రీ, పిజి కళాశాల విద్యార్థులు పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, ఉపన్యాసాలు చేస్తూ తమ తోటి విద్యార్థులను, స్నేహితులను, కుటుంబ సభ్యులను, ఇరుగు పొరుగు వారిని ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా చైతన్య పరుస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సిహెచ్.నాగేశ్వర్, ఎఆర్ఓ కుమారస్వామి, మీడియా అండ్ కమ్యూనికేషన్ ప్లాన్ నోడల్ అధికారి రజనీ, స్వీప్ జిల్లా నోడల్ అధికారి రవూఫ్ ఖాన్, స్వీప్ రామగుండం నోడల్ అధికారి స్వరూప రాణి, పోలీస్ అధికారులు, డిప్యూటీ తహశీల్దార్‌లు, ఎంఇఓలు, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ హిమబిందు, డాక్టర్ కల్పన, అసిస్టెంట ప్రొఫెసర్, విద్యార్థులు, మెప్మా సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపించారు.

## ట్రాఫిక్ నియమాలు పాటించి ప్రమాదాలు నివారించాలి

చెన్నారావుపేట, నవంబర్ 28, ప్రభాతవార్త

ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చునని చెన్నారావుపేట ఎస్ఐ తోట మహేందర్ అన్నారు. మండల కేంద్రంలోని సిద్దార్థ గురుకుల పాఠశాలలో మంగళవారం నాలుగో తరగతి చదువుతున్న విద్యారులచే ప్లేకార్డులతో ర్యాలీ నిర్వహించారు. ప్రధాన కూడలిలో ఎస్ఐ మాట్లాడుతూ రోజు రోజుకు రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా అవుతున్నాయన్నారు. ఇందుకు అతివేగం, మధ్యం సేవించడం ప్రధానకారణమన్నారు. అలాగే ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించాలన్నారు. హెల్మెట్ వాడటం వలన ప్రమాదం జరిగిన ప్రాణాలు కాపాడుకోవచ్చున్నారు. విద్యార్థులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే విద్యార్థులచే పాఠశాలలో ట్రాఫిక్స్ రూల్‌పై మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుకులం కరస్పాండెంట్ కందిగోపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ అండెం కర్ణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు మేడి రమేష్‌గౌడ్, జున్నుతుల కవిత, బొట్ల స్వప్న, కుండె రోజ, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



# మంథని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపరుస్తా

**- కాళేశ్వరం ప్రాజెక్టు భూనిర్వాసితులకు అండగా ఉంటా**

**- ఎన్నికల బహిరంగసభలో శ్రీధర్‌బాబు**



**మంథని -ప్రభాతవార్త** మంథని నియోజవర్గమును అన్ని రంగాల్లో పూర్తిస్థాయిలో అభివృద్ధి పర్చటంతో పాటు నియోజకవర్గంలో ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునే విధంగా తాను అండగా ఉంటానని మంథనిలో సాగుతున్న రౌడీయిజాన్ని పారద్రోలి ప్రశాంత వాతావర్ణం నెలకొల్పుతానని మ్యానిఫెస్టో కమిటి చైర్మన్ మంథని కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు అన్నారు. మంగళవారం మంథని పట్టణంలో నిర్వహించిన ఎన్నికల బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెన్ మాజీఎంపి విజయశాంతితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో నిర్మించిన జైపూర్, చెల్పూర్ విద్యుత్ ప్లాంట్లను బిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రారంభించి 24గంటల విద్యుత్‌ను అందిస్తున్నామని చెప్పుకోవటం సిగ్గుచేటన్నారు. విద్యుత్ అధించిన ఘనత కాంగ్రెస్‌పార్టీదన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు 9గంటలు నాణ్యమైన విద్యుత్ అందించటం జరిగిందన్నారు. మంథనిలో220కెవి సబ్‌స్టేషన్, అదేవిధంగా 133/33 కెవిసబ్‌స్టేషన్లు మంథని, కాటారం, కమాన్‌పూర్‌లో ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. తాను చదువుకున్న వ్యక్తిని కావటటతో మంథని ప్రాంతంలోని విద్యార్థుల సౌకర్యం కోసం ప్రతి మండలంలో జూనియర్ కళాశాలలు, ఎక్కడా లేనివిధంగా రెండు డిగ్రీ కళాశాలలు, జెఎన్‌టియు కళాశాల, హార్టికల్చర్ కళాశాల, పాలిటెక్నిక్,, ఐటిఐ కళాశాలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. మోడల్‌స్కూల్, కస్తూరిబా పాఠశాలలు ఏర్పాటు చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే మంథనిలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేస్తామని అదేవిధంగా దానికి అనుసంధానంగా బిఫార్మసీ, నర్సింగ్ కళాశాలను ఏర్పాటుచేస్తామన్నారు. మంథనిలో బిఆర్‌ఎస్ నాయకులు రౌడీయిజం చేస్తున్నారని గతంలో న్యాయవాద దంపతులు వామన్‌రావు నాగమణిలను నడిరోడ్డుపైన దారుణంగా హత్యచేశారని హత్యచేసిన వారు ఆనాటి టిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నాడని మరోకరు బిఆర్‌ఎస్ అభ్యర్థి మేనల్లుడని ఆయన అన్నారు. ఆ సంఘటనను మరిచిపోక ముందే ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఓడేడ్ సర్పంచ్ బక్కారావును అతని బార్యను హత్యచేయటానికి బిఆర్‌ఎస్ నాయకులు దాడిచేశారని ఈ దాడిలో బార్యభర్తలు తీవ్రంగా గాయపడ్డారని ఆయన తెలిపారు. అధికార పార్టీకి ఎదురు మాట్లాడితే దాడులు చేస్తున్నారని ఈ దాడుల సంస్కృతిని రూపుమాపాలంటే కాంగ్రెస్ పార్టీని ఆదరించాలన్నారు. నియోజకవర్గంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం చెప్పిన విధంగా ఎవరికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు రాలేదని దళితబంధు కేవలం బిఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలకే వచ్చాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ముంపుకు గురైన వారికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు. సిరిపురం నుండి అంబట్‌పల్లి వరకు గోదావరినదికి కరకట్టలును నిర్మిస్తామన్నారు. మంథని ప్రాంతానికి వరదలతో జరిగిన నష్టానికి ఇంత వరకు ప్రభుత్వం పరిహారం ఇవ్వలేదన్నారు. మంథని నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి చూపేవిధంగా ఒక ప్రణాళికను తయారు చేసి ప్రతిసంవత్సరానికి పదివేల మంది నిరుద్యోగులకు ఉపాధి చూపేవిధంగా చేస్తానని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ సమాజ్ కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ పి. వినయ్‌కుమార్, భూపాలపల్లి డిసిసి అద్యక్షుడు ఐత ప్రకాశ్‌రెడ్డి, కుసుమ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్,డిసిసి అదికార ప్రతినిధి ఇనుముల సతీష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, శశిభూషణ్‌కాచే, మండల ప్రచార కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్, జిల్లా ప్రధానకార్యదర్శి జనగామ నర్సింగరావు, మున్సిపల్ కౌన్సిలర్ పెంద్రు రమ సురేష్‌రెడ్డి. కాంగ్రెస్ నాయకులు నాగినేని జగన్‌మోహన్‌రావు, గంట వెంకటరమణారెడ్డి, లక్ష్మిరాజం, ఎంపిపిలు కొండ శంకర్, రాణిబాయి, ఆరెల్లి దేవక్క కోమురయ్యతోపాటు కాంగ్రెస్‌పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# మంథనిలో పుట్ట మధు బీసీలకు చేసింది ఏమిలేదు

**- మరో రాయలసీమగా మార్చిన బిఆర్‌ఎస్ పార్టీ**

**- కాంగ్రెస్ పార్టీ ఓబీసీసెల్ అధ్యక్షుడు డాక్టర్ వినయ్‌కుమార్**




**మంథని - ప్రభాతవార్త :** మంథని ప్రాంతాన్ని మరో రాయలసీమ ఫ్యాక్షనిజంగా ఈ ప్రాంత బిఆర్‌ఎస్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే పుట్ట మదు తయారు చేశాడని బిసి నాయకునిగా చెప్పుకునే వ్యక్తి ఇక్కడ బిసిలకు చేసింది ఏమిలేదని కాంగ్రెస్ పార్టీ ఓ బిసిసెల్ అధ్యక్షుడు డాక్టర్ పి.వినయ్‌కుమార్, టిపిసిసి అధికార ప్రతినిది కొనగల మహేష్ పేర్కొన్నారు. మంగళవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బిసిబిడ్డగా చెప్పుకునే పుట్ట మదు మంథని ప్రాంత బిసిలకు చేసింది ఏమిలేదన్నారు. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఏనాడు అసెంబ్లీలో బిసి గురించి మున్నూరు కాపుల గురించి మాట్లాడలేదని మున్నూరు కాపు కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని పుట్ట మదు అసెంబ్లీలో ఎందుకు మాట్లాడలేదన్నారు. అదేవిదంగా బిసిల కోసం పోరాటం చేసిన సందర్భం కూడ లేదన్నారు. కేవలం ఎన్నికల సమయంలో బిసి నినాదం బహుజనవాదం పేరుతో ఓట్లను అడిగితే ఎవరూ నమ్మేపరిస్థితిలో లేరన్నారు. శ్రీధర్‌బాబు ఎమ్మెల్యే తిరిగి అయిన తరువాత మున్నూరు కాపు కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరాడని వారు తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ బిసిల సంక్షేమానికి మ్యానిఫెస్టోలో పెద్దపీట వేసిందన్నారు. కామారెడ్డి సభలో ప్రకటించిన విధంగా బిసి డిక్లరేషన్‌ను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తుందన్నారు. అదేవిధంగా స్థానిక సంస్థలో బిసిలకు ఉన్న23శాతం రిజర్వేషన్ 42శాతానికి పెంచుతామని వారుపేర్కొన్నారు. మంథని నియోజకవర్గం పివి నరసింహారావు, శ్రీపాదరావు, శ్రీధర్‌బాబు హాయంలోనే అన్నివిధాలుగా అభివృద్ధి చెందినదని వారి పాలనలో మంథని ప్రశాంతంగా ఉందన్నారు. కాని నేడు మంథని నియోజకవర్గం మిని బిహార్‌గా రాయలసీమ ఫాక్షన్ రాజకీయం నడుస్తుందన్నారు. మంథని నియోజకవర్గంలో శాంతియుత వాతావర్ణం నెలకొనాలంటే ఈప్రాంత ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబును అధిక మోజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ సమావేశంలో ఎంపిపి కొండ శంకర్, కాంగ్రెస్ నాయకులు శశిభూషణ్‌కాచే, మాజీ వైస్ ఎంపిపి ఊదరి శంకర్, మూల పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కలిసికట్టుగా.. కేసిఆర్‌ను రాజకీయంగా బొందపెట్టాలి

**- ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణమాదిగ, బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్**

**- దొరల రాజ్యం పోవాలి.. ప్రజల రాజ్యం రావాలి**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త** రాష్ట్రంలో ఎల్లుండి 30న జరిగే శాసనసభ ఎన్నికలలో తెలంగాణ ప్రజలు కలిసికట్టుగా కేసిఆర్‌ను రాజకీయంగా బొందపెట్టాలని, అప్పుడే దొరలపాలన అంతమవుతుందని, ప్రజల పాలన అధికారంలోకి వస్తుందని రాష్ట్ర ఎమ్మార్పిఎస్ అధ్యక్షులు మందకృష్ణమాదిగ, హుజురాబాద్ బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్‌లు జమ్మికుంటలో జరిగిని కార్నర్ సభలో కలిసికట్టుగా ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట గాంధీ చౌక్‌లో నియోజకవర్గ నలుమూలాల నుండి ఆశేశంగా తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ కేసిఆర్ రాష్ట్రంలో ఎస్సి, బిసి, మైనార్టీ వర్గాలను, ప్రజాసంఘాలను లేకుండ చేయడానికి కుట్రలు పొందుతున్నాడని, ఆయన అక్రమాలను ప్రశ్నించేవారిని, జైళ్లలో పెడుతున్నారని, ఇక ఫాంహౌస్ ముఖ్యమంత్రిని శాశ్వతంగా ఫాంహౌస్‌కే పరిమితం చేయాలని మందకృష్ణ మాదిగ అన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ తనను ప్రశ్నించే వ్యక్తులను రాజకీయంగా చరపట్టి దొరలతో, రెడ్లతో బలహీన వర్గాలను అస్థిర పర్చడానికి కుట్రలు చేస్తాడని, అందులో భాగంగానే ఇక్కడ హుజురాబాద్‌లో ఆయన ఒక సైకోను తీసుకువచ్చి పోటీలో పెట్టాడని మందకృష్ణ విరుచుకుపడ్డారు. 30సంవత్సరాలుగా మాదిగ జాతి అభ్యున్నతి కోసం ఎన్నో ఉద్యమాలు చేసి, అందరి సహాకారంతో ఇంత దూరం వచ్చానని, ఆనాడు కాంగ్రెస్‌ను ఎమ్మార్పిఎస్ విభజన చట్టం కోసం అభ్యర్థించానని, టిఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని అభ్యర్థించానని, మొన్నటికి మొన్న సోనియాగాంధీని, రాహుల్ గాంధిని ఎమ్మార్పిఎస్ విభజనపై వారిని కలిసిన ఫలితం లేకుండాపోయిందన్నారు. ఈటల రాజేందర్ మాట్లాడుతూ కమలాపూర్‌లో నాకు ఓటేసి గెలిపించకపోతే.. కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని బ్లాక్ మెయిల్ చేసే చిల్లర రాజకీయాలకు ఈ గడ్డ వేదికైందని, పరోక్షంగా ఈటల రాజేందర్ బిఆర్‌ఎస్ అభ్యర్థిపై వ్యాఖ్యలు చేసారు. తెలంగాణ ప్రాంతంలో నిజాం చక్రవర్తి ఏం పాలన నడిపిండో తెల్వదు కానీ.. ఈ నిజాం సర్కార్ ఇక్కడ ఒక సైకోను, ఓ శాడిస్టును సభలో పెట్టి, నా కొడుకులాంటోడని పరిచయం చేయడం సిగ్గుచేటన్నారు. ఒక్క హుజురాబాద్ నియోజకవర్గంలోనే నన్ను గెలిపిస్తే మీ బిడ్డ పెద్దోడుకాదని, తెలంగాణ గడ్డ మీద కేసిఆర్‌ను బొందపెడితేనే మీ బిడ్డ పెద్దోడు అవుతాడని ఈటల రాజేందర్ అన్నారు. నేను ఢిల్లీకి రాజునైన, మీకు కొడుకునేనని, దుర్మార్గపు పాలనను అంతం చేయడానికి రాష్ట్ర వ్యాప్తంగా తిరుగుతున్నానని, మీ బిడ్డగా నన్ను మరోసారి ఓట్లేసి ఆశీర్వదించాలని ఈటల రాజేందర్ చేతులెత్తి ప్రజలకు నమస్కరించారు. ఎమ్మార్పిఎస్ నాయకులు ఇంజం వెంకటస్వామి, తేనేటి కృష్ణప్రసాద్, రేణికుంట్ల సాగర్, మారెపల్లి శ్రీనివాస్, ఆదిత్య, వసంత్‌తో పాటు వేలాది మంది పాల్గొన్నారు.



## మంథని వార్త

#### కాంగ్రెస్ పార్టీ ఓటమి భయంతో

# రైతుబంధును ఆపించారు

**- బిఆర్‌ఎస్ అభ్యర్థి పుట్ట మధు**



**మంథని రూరల్ - ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఓడిపోతుందనే భయంతో రైతులకు పెట్టుబడి సాయంగాఅందించే రైతుబంధును ఆపించిందని రైతుబంధు ఆపించిన కాంగ్రెస్ రైతులకు క్షమాపణలు చెప్పి ఓట్లు అడగాలని బిఆర్‌ఎస్ అభ్యర్థి పుట్ట మధు అన్నారు. మంగళవారం మంథని మండలం లక్కేపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి భయంతో కాంగ్రెస్ నాయకులు రైతుబందును ఆపించారని ఎన్నికల సంఘం రైతుబంధు ఇవ్వాలని చెప్పినను కాంగ్రెస్ నాయకులు అడ్డుపడుతున్నారని ఆయన అన్నారు. రైతు అవసరాలకు ఉపయోగ పడే రైతుబందును ఆపించి పైశాచిక ఆనందం పడుతున్నారని ఎన్నికల్లో ఓట్లు అడిగే ముందు కాంగ్రెస్ నాయకులు రైతులకు క్షమాపణలు చెప్పాలన్నారు. మంథనికి విజయశాంతి వస్తేనే కాంగ్రెస్‌పార్టీ గెలుస్తుందనే నమ్మకంతో ఉన్నారని తనను ఒంటరిగా ఎదుర్కొనే ధైర్యంలేకనే విజయశాంతిని తీసుకవచ్చాడని ఆయన అన్నారు. మంథనిలో బారీ మీటింగ్ పెట్టి పెద్దఎత్తున ఖర్చు చేస్తున్నారని సభలకు ఖర్చుపెట్టే డబ్బులు ప్రజలకు ఇస్తే బాగుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలు నమ్మేపరిస్థితిలో లేరని అందుచేతనే కాంగ్రెస్ నాయకులు బాండ్‌పేపర్లమీద సంతకాలు చేస్తున్నారని ఆయన అన్నారు. బిసి బిడ్డగా తనను ప్రజలు ఆదరించాలన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అద్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్ ,శంకర్‌లాల్, తదితరులు పాల్గొన్నారు.

#### ఏర్పాట్లను పరిశీలించిన

# ఎన్నికల సాధారణ పరిశీలకులు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం నియోజక వర్గ పరిధిలో నవంబర్ 30న పోలింగ్ డేకి సంబంధించి రిటర్నింగ్ కార్యాలయం నందు ఏర్పాట్లను ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రానా పరిశీలించారు. రామగుండం రిటర్నింగ్ కార్యాలయం డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ మెటీరియల్ తరలింపు ఏర్పాట్లను సందర్శించారు. రామగుండం రిటర్నింగ్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన రెసెప్షన్ సెంటర్, ఏర్పాట్లను సందర్శించి పలు సూచనలను, ఆదేశాఉల చేశారు. ఈవిఎం పరికరాల తరలింపు, వాటి మూమెంట్‌కు సంబంధించి పోలింగ్ కేంద్రాల యందు, రిటర్నింగ్ కార్యాలయం నందు పోలీస్, భద్రతకు భారీ గేట్లను ఏర్పాటు చేయాలని దిశా నిర్దేశం చేశారు. అసెంబ్లీ నియోజక వర్గంలో ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం సజావుగా పోలింగ్ నిర్వహించేందుకు పోటీ చేస్తున్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు సహకారం అందించాలని ఎన్నికల నిబంధనలను తూచా తప్పకుండా పాటించేలా చర్యల తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ రాణా, రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ, ఎఆర్ఒ కుమారస్వామి, నోడల్ అధికారులు, డిప్యూటీ తహాశీల్దార్‌లు, సంబంధిత అధికారులతో మాట్లాడి పర్యవేక్షించారు.



# అవినీతి కేసిఆర్ రాజకీయ సమాధి చేయాలి





**- మంథనిలో శ్రీదర్‌బాబును గెలిపించి రౌడీ రాజ్యానికి విముక్తి పలకండి**
**- కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెనర్ విజయశాంతి**

మంథని – ప్రభాతవార్త: రాష్ట్రంలో కెసిఆర్ పాలనలో పెరిగిపోయిన అవినీతి అక్రమాలకు ఈనెల 30న జరిగే ఎన్నికల్లో ఓటుద్వార ప్రజలు కర్రుకాచి వాతపెట్టి ఫాంహౌజ్ పాలనకు చరమగీతం పాడాలని అదేవిధంగా మంథనిలో నడుస్తున్న రౌడీ రాజ్యానికి విముక్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెనర్ మాజీ ఎంపి విజయశాంతి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరిరోజైన మంగళవారం మంథనిలో ఆమె ఎన్నికల విజయభేరి బహిరంగ సభలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీదర్‌బాబుతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ మంత్రి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో రూపొందించిన మ్యానిఫెస్టోను తెలంగాణ ప్రజలు మనసుకు హత్తుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మ్యానిఫెస్టోను పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నారు. మంథని నియోజకవర్గంలో ఇసుకమాఫియాతో అధికారపార్టీ నాయకులు కోట్లు గడించి రౌడీ రాజ్యం చేస్తున్నారని ఇక్కడ న్యాయవాద దంపతులను నడిరోడ్డుపైన దారుణహత్య చేసిన సంఘన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిందన్నారు. ఈ హత్యలో ఎవరి పాత్ర ఎందో ప్రభుత్వం ఇంతవరకు నిగ్గు తేల్చలేదన్నారు. గుండాయిజం, రౌడీయిజం, హత్యలు, మానభంగాలు చేయించే వాఇని ప్రజలు గెలిపిస్తే భవిష్యత్తు తరాల వారికి ఇదే ఆదర్శంగా ఉంటుందన్నారు. మంథనిలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబును ఈ ప్రాంత ప్రజలు అధిక మోజారీటీతో గెలిపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వంలో మంచి స్థానంలోఉండి మంథని నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తాడని ఆమె అన్నారు. 2018లో వచ్చి తాను శ్రీధర్‌బాబు గెలిపించానని 2023లో వచ్చి మళ్లీ గెలిపిస్తానని మళ్లీ ఐదేళ్లకు వచ్చే ఎన్నికల్లో మంథనికి వచ్చి శ్రీధర్‌బాబు కోసం ప్రచారంచేస్తానని ఆమె అన్నారు. కెసిఆర్ దొర అహాంకారం దించాలంటే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని బొందపెట్టాలని అదేవిధంగా కెసిఆర్ కుటుంబంలోని కెసిఆర్‌తో పాటు కొడుకు, బిడ్డ, అల్లుడిని ఎన్నికల్లో బొందపెట్టే విధంగా ప్రజలు తీర్పు ఇవ్వాలన్నారు. పది సంవత్సరాల దొర పాలనలో దళిత ముఖ్యమంత్రిని చెస్తామని చెప్పి ఎందుకు చేయలేదన్నారు. నెరళ్ల ఇసుక మాఫియాపై అడ్డుతిరిగిన వారిపైన లారీతో తొక్కించి చంపేయలేదా, మంథనిలో వామన్‌రావు నాగమణి దంపతులను నడిరోడ్డుపై దారుణంగా హత్యచేయించలేదా, రైతులకు బేడీలు వేసి రోడ్డుపైన నడిపించలేదా, పేపర్ లీకేజీతో ఇంటర్‌విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోలేదా, గ్రూపు పరీరక్షపేపర్లు లీకేజీ కాలేదా, కాళేశ్వరం ప్రాజెక్టు మూలంగా 40వేల ఎకరాలు ముంపుకు గురికాలేదా లక్షలకోట్లతోనిర్మించిన కాళేశ్వరం బ్యారెజీ కుంగిపోలేదా వీటికి కెసిఆర్ దొర సమాధానం చెప్పాలన్నారు. కెసిఆర్ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలను మోసం చేసి అక్రమంగా లక్షల కోట్లు సంపాదించుకుందన్నారు. తెలంగాణ బతకాలంటే కెసిఆర్‌ను రాజకీయంగా సమాది చేయాలన్నారు. కాం గ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరుగ్యారెంటీ పథకాలతో రా ష్ట్రంలోని అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. మహిళలకు, రైతులకు, విద్యార్థులకు మేలు జరుగుతుందన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి సోనియమ్మకు ఒక సారి ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. 22014,2018లో కెసిఆర్‌కు రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రిగా అవకాశం ఇచ్చిన రాష్ట్రాన్ని కెసిఆర్ కుటుంబం అన్నివిధాలుగా దోచుకుందన్నారు. ఈసారి 2023లో రాష్ట్రప్రజలు ఆలోచించి డబ్బులకు మద్యానికి లోంగకుండా తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. తెలంగాణలో కెసిఆర్‌ను గద్దెదింపి జైలుకు పంపించే వరకు రాములమ్మ వదిలిపెట్టేది లేదన్నారు. బిజెపి బిఆర్ఎస్ పార్టీలురెండు చీకటి ఒప్పందం చేసుకున్నాయని అందుచేతనే తాను బిజెపి పార్టీనుండి బయటకు వచ్చామన్నారు. లిక్కర్‌కేసులు కవితను జైలుకు పంపిస్తామని చెప్పిన మోదీ, అమిత్‌షా, నడ్డాలు ఎందుకు కవితను అరెస్టు చేయలేకపోతున్నారని అన్నారు. స్వయంగా ప్రధాని మోదీ కెసిఆర్ అవినీతి గురించి మాట్లాడినా ఎందుకు కేంద్రం చర్యలు తీసుకోవటం లేదన్నారు. బిజెపికి ఓటు వేస్తే అది కెసిఆర్‌కు ఓటు వేసినట్లే నని ఆమె అన్నారు. విజయశాంతి బహిరంగ సభలో తెలంగాణ సమాజ్ కాంగ్రెస్ అద్యక్షుడు పి. వినయ్‌కుమార్‌తో పాటు మంథని నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రామగుండం కమీషనరేట్ పరిధిలో 144 సెక్షన్ అమలు

**- రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నవంబర్ 30న ఎన్నికలు ఉన్నందున పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో 144 సెక్షన్ అమలు చేస్తూ రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ ఉత్తర్వులు జారీ చేశారు. పెద్దపల్లి జిల్లాలో పూర్తి స్థాయిలో రామగుండం, పెద్దపల్లి అసెంబ్లీ నియోజక వర్గాల్లో, పాక్షిక స్థాయిలో ధర్మపురి నియోజక వర్గంలో ఈ నెల 28సాయంత్రం 5గంటల నుంచి 30 సాయంత్రం 5గంటల వరకు, పాక్షిక స్థాయిలో మంథని నియోజక వర్గం పరిధిలో ఈ నెల 28 సాయంత్రం 4గంటల నుంచి 30వ తేదీ సాయంత్రం 4గంటల వరకు, మంచిర్యాల జిల్లాలో పూర్తి స్థాయిలో చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాలలో, పాక్షిక స్థాయిలో సిర్పూర్ నియోజక వర్గంలో, అదేవిధంగా పాక్షిక స్థాయిలో ఖానాపూర్ నియోజక వర్గంలోని జన్నారం మండల ప్రాంతంలో 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు సిపి వివరించారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుంపు గుంపులుగా తిరగొద్దని తెలిపారు. రాజకీయ పార్టీలకు చెందిన జెండాలు, గుర్తులు, ప్లకార్డులు ధరించొద్దని, ప్రదర్శించొద్దని తెలిపారు. మైకులు, లౌడ్ స్పీకర్లు వాడరాదని, రాజకీయ పార్టీలకు సంబంధించిన పాటలు, ఉపన్యాసాలు ఇవ్వకూడదని పేర్కొన్నారు. విజయోత్సవ ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించవద్దని అన్నారు. విజయోత్సవ ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించవద్దని అన్నారు. ధర్నాలు, రాస్తారోకోలు, ఉరేగింపులు, టపాకాయలు కాల్చడం లాంటి కార్యక్రమాలను నేరంగా పరిగణించడంతోపాటు సదరు వ్యక్తులపై, ఎన్నికల సంఘం యొక్క నియమ, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి తెలిపారు.

## కౌంటింగ్ ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత కీలకం

**- జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి**





**కరీంనగర్ ప్రభాతవార్త:** అసెంబ్లీ సాధారణ ఎన్నికలలో భాగంగా పోలింగ్ ప్రక్రియను ముగించుకొన్న అనంతరం చేపట్టనున్న కౌంటింగ్‌లో సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత ప్రధానమని జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో సూక్ష్మ పరిశీలకుల(మైక్రో అబ్జర్వర్) శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మైక్రో అబ్జర్వర్లు ఎన్నికల ప్రక్రియలో కళ్లు, చెవుల వంటి వారని, ఎలాంటి అవాంతరాలకు చోటు లేకుండా ఎన్నికల విధులను సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. అనుక్షణం అప్రమత్తంగా ఉంటు, మన సొంత పనిని ఎంత విధేయతతో చేస్తామో అదే విధంగా ఎన్నికల విధులను కూడా నిర్వర్తించాలని సూచించారు. ఉబ్బుఎల్డిఎం ఆంజనేయులు, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి.సదానందం, ఇతర అధికారుల, మైక్రో అబ్జర్వర్లు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతవరణంలో ఎన్నికలు జరిగేలా పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు

**- స్వేఛ్ఛాయుతంగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఎన్నికలకు భద్రత ఏర్పాట్లు పూర్తి**
**- తెలంగాణ అసెంబ్లీ-2023 ఎన్నికల సందర్భంగా 144 సెక్షన్ అమలు**
**- జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు–2023 సందర్భంగా నవంబర్ 30న ఎన్నికలు ఉన్నందున పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు తేది నవంబర్ 28వ తేది (మంగళవారం) సాయంత్రం 5 గంటల తరువాత నుంచి,డిసెంబర్ 1వ తేది (శుక్రవారం) ఉదయం 7 గంటల వరకు జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎస్పీ తెలిపారు.శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి జిల్లా,కేంద్ర పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని,ప్రత్యేక పెట్రోలింగ్ పార్టీలు,రూట్ మొబైల్స్,క్విక్ రియాక్షన్ టీమ్స్,స్ట్రయికింగ్ ఫోర్స్,స్పెషల్ స్ట్రయికింగ్ టీమ్స్‌ను ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలు చేయడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.ఎన్నికల భద్రతా దృష్ట్యా ఎన్నికలు సజావుగా సాగటానికి ఈ దిగువ తెలిపిన నిబంధనలు పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేయనైనది.జిల్లా పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉన్నందున 5గురు లేదా అంతకంటే ఎక్కువగా మంది గుంపులు గుంపులుగా తిరగొద్దని తెలిపారు.రాజకీయ పార్టీలకు చెందిన జెండాలు,గుర్తులు,ప్లకార్డులు ధరించొద్దని, ప్రదర్శించొద్దని తెలిపారు. మైకులు,లౌడ్ స్పీకర్లు వాడరాదని, రాజకీయ పార్టీలకు సంబంధించిన పాటలు,ఉపన్యాసాలు ఇవ్వకూడదని పేర్కొన్నారు. విజయోత్సవ ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించవద్దన్నారు. ధర్నాలు, రాస్తారోకోలు, ఊరేగింపులు, టపాకాయలు కాల్చడం లాంటి కార్యక్రమాలను నేరంగా పరిగణించడంతో పాటు సదరు వ్యక్తులపై, ఎన్నికల సంఘం యొక్క నియమ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.తేది 28-11-2023 సాయంత్రం 5 గంటల నుండి తేది 04-12-2023 ఉదయం 6 గంటల వరకు ప్రతి ఒక్కరు తూచతప్పకుండా ఎన్నికల నిబంధనలు పాటించగలరు.జిల్లా ప్రజలు పోలీసులకు సహకరిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశించిన ఎన్నికలు నియమావళి పాటిస్తూ స్వేఛ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ కోరారు.ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు,మద్యం,ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే డయల్ 100కి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాధానం అందించాలని సూచించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన,ఎన్నికల నియమావళి ప్రకారం చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



## పోలింగ్ సిబ్బంది మూడవ దశ ర్యాండమైజేషన్ పూర్తి

**- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో జరిగే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది మూడవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రానా, సిఎన్.శ్రీధర, రిటర్నింగ్ అధికారులతో కలిసి ఆన్‌లైన్ ద్వారా పోలింగ్ సిబ్బంది మూడవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో మూడు అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో 837 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, మూడవ దశ పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాల వారీగా పోలింగ్ సిబ్బందిని కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం రిటర్నింగ్ అధికారి జె.అరుణశ్రీ, పెద్దపల్లి, మంథని రిటర్నింగ్ అధికారులు, సిహెచ్.మధుమోహన్, హనుమ నాయక్, కలెక్టరేట్ ఎఓ శ్రీనివాస్, ఈడిఎం కవిత, సంబంధిత అధికారులు తదితరులున్నారు.



## జిల్లాలో విస్తృత స్థాయిలో వాహన తనిఖీలు

**- అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు, నైట్ డామినేషన్ ఎక్సర్సైజ్**
**- కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్**

**కరీంనగర్‌క్రైమ్,ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా, నవంబర్ 30వ తేదీన ఎన్నికలు జరగనున్నందున చివరి 48 గంటలు కాగా, అక్రమంగా డబ్బు, మద్యం, ప్రజలను ప్రలోభపెట్టు ఇతర వస్తువుల అక్రమ తరలింపుకు పెద్ద ఎత్తున తరలించుటకు అవకాశం ఉన్నందున వాటికి అడ్డుకట్ట వేసేందుకు జిల్లాలో విస్తృత స్థాయిలో వాహన తనిఖీలు చేపడుతున్నామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. వారి ఆదేశాల మేరకు జిల్లాలోని పలుచోట్ల కేంద్ర సాయుధ బలగాలు, జిల్లా హెడక్వార్టర్స్ పోలీసులు ఉమ్మడి బృందంగా ఏర్పడి పక్కా సమాచారంతో ఆకస్మిక తనిఖీలు, మెరుపు దాడులు జరుపుతున్నామన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఈ దాడులు కొనసాగుతుయన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘించి అక్రమ రవాణాకు పాల్పడిన, మోడల్ కోడ్ ఆఫ కండకట్ట నియమాలు అతిక్రమించిన ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడడమే ముఖ్య ఉద్దేశం అన్నారు.

